


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





పాఠకులకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు

## వినాయక చవితి శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా బుధవారం సెలవు దినం.

గురువారం చైతన్యరథం పత్రిక వెలువడదు, పునర్దర్శనం శుక్రవారం

### వచ్చే మహిళా దినోత్సవం నాటికి..


# లక్షమంది మహిళా పారిశ్రామిక వేత్తలు



- సీజన్‌లోనే రైతులకు రుణాలివ్వాలి
- తరువాత ఇచ్చినా నిరుపయోగమే
- ఉన్నత విద్యకు ఊతమిచ్చేలా కార్యాచరణ
- బలహీన వర్గాలకు బాసటగా ఉండాలి
- నైపుణ్యాభివృద్ధి కోసం ఆర్థిక తోడ్పాటునివ్వండి
- అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు
- లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం... సహకరించండి
- పీ4లో బ్యాంకర్లు భాగస్వామ్యులవ్వాలి
- ఎస్ఎల్బీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2

రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సి ఉందన్నారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ మంగళవారం సమావేశమైంది. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. దేశంలో సంపద సృష్టి. ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలన్నారు. వచ్చే ఏడాది మార్చి 8వ తేదీన జరగబోయే మహిళా దినోత్సవం నాటికి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని... దీనికి బ్యాంకర్లు పూర్తిగా సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. రవాణా రంగానికి ఆసరాగా నిలవాలన్నారు. బడుగులకు, కౌలు రైతులకు రుణాలివ్వాలని కోరారు.





# అందరినీ గణపతి అనుగ్రహించాలి

**- సీఎం చంద్రబాబు వినాయక చవితి శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): తెలుగు ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. మీ కుటుంబ ప్రగతికి, మీ లక్ష్యాలకు ఎలాంటి విఘ్నాలు కలుగకుండా ఆ గణపతి మిమ్మల్ని అనుగ్రహించాలని కోరుకుంటున్నానన్నారు. వాడవాడలా మండపాలు నెలకొల్పి భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో గణేశుని పూజిస్తున్న ప్రజలకు సకల శుభాలు కలుగజేయాలని ఆ వినాయకుని ప్రార్థిస్తున్నానన్నారు.

# ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తికి నిదర్శనం

**- యుద్ధనౌకల నిర్మాణంలో మన సత్తాకు రుజువు**
**- ఐఎన్ఎస్ ఉదయగిరి, హిమగిరి జల ప్రవేశంపై సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో అడ్వాన్స్‌డ్ ప్రాజెక్ట్ 17 ఏ స్టెల్త్ ఫ్రిగేట్లు ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి మంగళవారం విశాఖపట్నంలో భారత నావికా దళంతో చేరటం దేశానికి, రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని సీఎం చంద్రబాబు అన్నారు. మూడొంతులకు పైగా స్వదేశీ పరిజ్ఞానం, పరికరాలు.. వందలాది స్వదేశీ ఎంఎస్ఎంఈల మద్దతుతో ఈ ప్రపంచ స్థాయి ఫ్రిగేట్‌లు రూపుదిద్దుకోవటం ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాయన్నారు. మన తూర్పుతీర ప్రాధాన్యతను చాటిచెబుతున్నా యన్నారు. ఈ రెండు స్టెల్త్ ఫ్రిగేట్లు మన



నావికాదళ సామర్థ్యాన్ని, పోరాట శక్తిని మరింత పెంపొందిచటమే కాకుండా, యుద్ధనౌకల రూపకల్పన, నిర్మాణంలో భారతదేశ స్వావలంబనను, మన దృఢ సంకల్పానికి తిరుగులేని నిదర్శనంగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు.

## అదే సీఎం చంద్రబాబు ప్రత్యేకత

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): మతపరమైన విశ్వాసాలను, మనోభావాలను గౌరవించి పరిరక్షించారు.. అదే సమయంలో పెట్టుబడులను నిలబెట్టారు.. అదే సీఎం చంద్రబాబులోని ప్రత్యేకత అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కొనియాడారు. తిరుపతిలో ఒబెరాయ్ హోటల్స్ విషయంలో ఆయన వ్యవహరించిన తీరే అందుకు నిదర్శనం అన్నారు. ఇటు పాలనా దక్షతకు, స్టేక్ హోల్డర్స్ ప్రయోజనాల పరిరక్షణకు ఇదో మచ్చుతునకగా ఎక్స్‌లో మంత్రి లోకేష్ అభివర్ణించారు.

# శభాష్ సాదియా

**- వరల్డ్ క్లాసిక్ పోటీల్లో కాంస్య పతకం అందరికీ గర్వకారణం**
**- పవర్ లిఫ్టర్‌కు మంత్రి లోకేష్ అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): కోస్టారికోలో ఐపీఎఫ్ వరల్డ్ క్లాసిక్ సబ్ జూనియర్, జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 57 కిలోల మహిళా జూనియర్ విభాగంలో కాంస్య పతకం సాధించిన మంగళగిరికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ కు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. తన ప్రతిభతో అంతర్జాతీయ వేదికపై భారతదేశ జెండాను రెపరెపలాడించారని కొనియాడారు. కాంస్య పతకం సాధించి దేశంతో పాటు మన మంగళగిరికి గర్వకారణంగా నిలిచారన్నారు. ఆమె అంకితభావం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది. సాదియా అల్మాస్‌కు అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తాం. భవిష్యత్ లో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## మన తీరం శత్రు దుర్భేద్యం

**- ఐఎన్ఎస్ ఉదయగిరి, హిమగిరి విశాఖకు గర్వకారణం: మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): తీరప్రాంతాన్ని శత్రు దుర్భేధ్యంగా పరిరక్షించటంలో కీలకపాత్ర పోషించే అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్లు ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి తాజాగా విశాఖ వేదికగా భారత నావికాదళంలో చేరటం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. సిటీ ఆఫ్ డెస్టినీగా పేరుగాంచిన విశాఖపట్నానికి ఇది గర్వకారణమైన రోజుగా అభివర్ణించారు. ఇది భారతదేశ శక్తి, స్వావలంబన, మొక్కవోని శౌర్యాన్ని చాటిచెబుతోందన్నారు.

## చంద్రబాబు, లోకేష్ కృషితో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

**- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం**
**- మెగా డీఎస్సీ విజయంపై సీఎంకు అభినందనలు**
**- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

5

## మట్టి విగ్రహాలతో వరల్డ్ రికార్డ్

**- విజయవాడలో 7,730 వినాయక ప్రతిమల తయారీ**
**- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పత్రాన్ని అందజేసిన సంస్థ ప్రతినిధులు**
**- మరింత భారీస్థాయిలో దసరా ఉత్సవాలు: ఎంపీ కేశినేని చిన్ని**

4




## వచ్చే మహిళా దినోత్సవం నాటికి..

# లక్షమంది మహిళా పారిశ్రామిక వేత్తలు

అమరావతి (చైతన్యరథం): వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ విధానంలో భాగంగా లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 8వ తేదీన జరగబోయే మహిళా దినోత్సవం నాటికి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దినట్లుగా ప్రకటన చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని... దీనికి బ్యాంకర్లు పూర్తిగా సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో 232వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, డ్వాక్రా గ్రూపులకు రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఏయే రంగాల్లో సహకారం కావాలనే అంశాన్ని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..గతంలో వన్ ఫ్యామిలీ... వన్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అంటూ ప్రమోట్ చేశాం. ఇప్పుడు వన్ ఫ్యామిలీ... వన్ ఎంటర్ ప్రెన్యూయర్ అనే నినాదంతో పని చేస్తున్నాం. దీంట్లో భాగంగా మహిళలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించాం. వచ్చే ఏడాది మార్చి 8వ తేదీ నాటికి లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా కార్యాచరణ సిద్ధం చేశాం. దానికి బ్యాంకర్లు సహకరించాలి. బ్యాంకులు అందించే సహకారాన్ని అందుకుని ఏపీ డ్వాక్రా మహిళలు ప్రగతి పథాన నడుస్తున్నారు. ఇప్పటికే మహిళలు వివిధ రంగాల్లో వ్యాపారాలు చేస్తున్నారు. స్వయం ఉపాధి పొందుతున్నారు. వారికి మరింత తోడ్పాటు ఇచ్చే విధంగా వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానాన్ని వారికి వర్తింప చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగా 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. వీటిల్లో వీలైనంత మేరకు మహిళలకు అవకాశం ఇస్తాం. డ్వాక్రా మహిళలకు బ్యాంకర్లు ఏ విధంగా సహకరించారో.. దీనికి బ్యాంకర్లు సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు.

### ఇన్నోవేషన్ కేంద్రాలకు... బ్యాంకర్లు అనుసంధానమవ్వాలి

యువత, మహిళ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించాం. ఇప్పటికే అమరావతిలో ప్రధాన కేంద్రం పనిచేయడం మొదలైంది. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, అనంతపురం, తిరుపతి వంటి చోట్ల ఐదు ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. అలాగే వీరికి నాలెడ్జ్, ఎడ్యుకేషన్ పార్టనర్లు ఉంటారు. దీనికి బ్యాంకర్ల నుంచి సహకారం ఉండాలి. ఫలితాలు వచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నాం. ఐదు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోయే ఇన్నోవేషన్ హబ్‌లకు ఆయా ప్రాంతాల్లో ఉండే బ్యాంకుల ప్రతినిధులను అనుసంధానించాలి. ఇది స్టార్టప్‌లకు, నైపుణ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణలకు సహకారం అందించే దిశగా ఆలోచనలు చేయాలి. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను, విదేశీ విద్యను అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాం. యువత భవిష్యత్తు బంగారుమయం కావాలంటే విద్యకు ప్రాధాన్యమివ్వాలి. నాణ్యమైన విద్యను అందించడంతోపాటు... ఉన్నత విద్య, విదేశీ విద్యను పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ఉన్నత విద్యకు సహకరించేలా బ్యాంకర్లు తమ వంతు పాత్ర పోషించాలి. తక్కువ వడ్డీలతో రుణాలివ్వడం.. తక్కువ మొత్తాలతో అప్పు తీర్చే వెసులుబాటు కలిగించాల్సిన అవసరం ఉందని సీఎం వివరించారు.



- సీజన్‌లోనే రైతులకు రుణాలివ్వాలి
- తరువాత ఇచ్చినా నిరుపయోగమే
- ఉన్నత విద్యకు ఊతమిచ్చేలా కార్యాచరణ
- బలహీన వర్గాలకు బాసటగా ఉండాలి
- నైపుణ్యాభివృద్ధి కోసం ఆర్థిక తోడ్పాటునివ్వండి
- అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు
- లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం... సహకరించండి
- పీ4లో బ్యాంకర్లు భాగస్వామ్యులవ్వాలి
- ఎస్ఎల్బీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

### ప్రజల కోసం... పేదల కోసం...

"బ్యాంకర్ల సమావేశాలు అర్థవంతంగా జరగాలి. ఫలితాలిచ్చేలా ఉండాలి. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలి. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. ఖరీఫ్ సీజన్లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయింది. ఈ పాటికే రైతులకు రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదు. ప్రస్తుతం ప్రపంచం అంతా వేగంగా మారిపోతోంది. బ్యాంకర్లూ మారాలి. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చింది. నెక్స్ట్ జనరేషన్ ఆఫ్ రిఫార్మ్స్ రావాలి. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించేలా కాకుండా... ప్రోత్సహించేలా ఉండాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోంది. ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరు, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలనూ చేపట్టాలి. దీంట్లో భాగంగానే ప్రభుత్వం పీ4 కార్యక్రమం చేపట్టింది. ఇందులో బ్యాంకర్లూ భాగస్వాములు కావాలని సీఎం చంద్రబాబు కోరారు.

### రవాణా రంగానికి ఆసరాగా నిలవండి

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగంగా చేపడుతున్నాం. పెద్ద ఎత్తున లాజిస్టిక్స్ ప్రాజెక్టులు తెచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లు, అన్ని రకాల రవాణా సౌకర్యాలకు సంబంధించిన భారీ ప్రాజెక్టులు చేపట్టబోతున్నాం. దుగరాజపట్నం పోర్టు రాబోతోంది. కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఏపీకి అతి పెద్ద తీర ప్రాంతం ఉంది. లాజిస్టిక్స్ రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయి. లాజిస్టిక్స్ సౌకర్యాలను మరింత విస్తరించేందుకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నాం. లాజిస్టిక్స్ వ్యయం ప్రస్తుతం 14 శాతంగా ఉంది. లాజిస్టిక్స్ వ్యయం సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా ఇన్ఫ్రా ప్రాజెక్టులు రావాలి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయల కల్పనలో పీపీపీ పద్ధతిలో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు చేపట్టబోతున్నాం. అవసరమైతే దీనికి వయబులిటి గ్యాప్ ఫండింగ్ ఇస్తాం. దీనికి ఐఐఎఫ్సీఎల్ వంటి ఆర్థిక సంస్థలు, బ్యాంకర్లు సహకరించాలి. ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఫండింగ్ ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు.

### అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్

ఏపీ రాజధాని అమరావతిలో బ్యాంకులు తమ ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవాలి. బ్యాంకులన్నీ కలిసి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ను ఏర్పాటు చేయండి. క్యాంటం వ్యాలీ సేవల్ని కూడా వినియోగించుకోండి. ఆర్థిక లావాదేవీల భద్రత ఇప్పుడు కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో క్వాంటం వ్యాలీ సేవలు ఉపకరిస్తాయి. అమరావతిలో ఐకానిక్ భవనాలు నిర్మించండి. బ్యాంకులకు అవసరమైన భూమిని కేటాయిస్తాం. రెండేళ్లలో అమరావతిలో బ్యాంకులు తమ కార్యాలయాలను నిర్మించాలి. బ్యాంకుల బ్యాక్ ఎండ్ సర్వీసులను ఇక్కడి నుంచే అందించాలి. అమరావతిలో రైతుల రిటర్నబుల్ ప్లాట్లకు రుణాలిచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావాలి. వారిని ఎలాంటి ఇబ్బందులు పెట్టొద్దమని సీఎం చంద్రబాబు సూచించారు.

### బడుగులకు అండగా ఉండాలి

కౌలు రైతులకు రుణాలివ్వాలి. బడుగులు అన్ని రకాలుగా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటారు. వారికి ఆర్థికపరమైన అండ కూడా తక్కువగా ఉంటుంది. అలాంటి వారికి ప్రభుత్వం అండగా ఉండడంతోపాటు.. బ్యాంకర్లు కూడా సహకరించాలి. బీసీ కార్పొరేషన్, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం వచ్చే దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలి. పీఎం సూర్యఘర్ వంటి పథకాన్ని అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తించాం. దీనికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సహకరించాలి. సిబిల్ స్కోర్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని నిబంధనలు చెబుతున్నాయి. దీన్ని బ్యాంకర్లు పరిగణనలోకి తీసుకోవాలి. స్టార్టప్ ఇండియా, ముద్రా యోజన, పీఎంఈజీపీ, ఎఫ్ఎంఈ, స్వానిధి పథకాల్లో బడుగులకు ప్రాధాన్యమివ్వాలని సీఎం చంద్రబాబు కోరారు.

### వివిధ రంగాల్లో రుణాలిలా...

232వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో వివిధ రంగాలకు బ్యాంకర్లు ఇచ్చిన రుణాలను వివరించారు. పెట్టుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ఎంత వరకు పురోగతి సాధించారనే అంశంపై సమీక్షించారు. మొత్తంగా వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా అన్ని రంగాలకు కలిపి రూ. 2,47,919 కోట్ల మేర రుణాలను బ్యాంకులు ఇచ్చాయి. ఇందులో వ్యసాయ రంగానికి రూ.94,666 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.49,831 కోట్లు, ఇతర రంగాలకు రూ. 1,00,278 కోట్ల మేర రుణాలను ఇచ్చారు. దీంట్లో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ.985 కోట్ల రుణాల్ని మంజూరు చేశారు. ఆర్థిక ప్రమాణాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో బ్యాంకులు బాగా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు చెప్పారు.. సేద్యానికి ముందుగానే రైతులకు రుణ వితరణ జరగాలన్న సీఎం అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. మచిలీపట్నంలో ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరుతో పార్కు, మెమోరియల్ ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వం రెండెకరాల భూమి కేటాయిస్తే ఆ పనులు పూర్తి చేస్తామని నాగరాజు ప్రకటించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎస్ఎల్బీసీ ఛైర్మన్ నితీష్ రంజన్, సీడ్బీ సీఎండీ మనోజ్ మిట్టల్, ఎగ్జిమ్ బ్యాంక్ ఎండీ హర్ష బంగారి, కెనరా బ్యాంక్ ఎండీ సత్యనారాయణ రాజు, పంజాబ్ నేషనల్ ఎండీ అశోక్ చంద్ర, ఇండియన్ బ్యాంక్ ఎండీ బినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత మానవతావాది మదర్ థెరెసా

**- సీఎం చంద్రబాబు నివాళులు**



అమరావతి (చైతన్యరథం): కరుణ, ప్రేమ, సేవ వంటి మానవత్వపు సహజ గుణాలు సమాజానికి ఎల్లప్పుడూ అవసరమని తన జీవితం ద్వారా తెలియజెప్పిన మహోన్నత మానవతావాది మదర్ థెరెసా జయంతి సందర్భంగా... పేదలు, రోగులు, అనాథలకు అమ్మగా అండగా నిలిచి సేవలందించిన ఆ కరుణామయి త్యాగనిరతిని స్మరించుకుందాం. ప్రజాసేవకు స్ఫూర్తిని పొందుదాం.

## కరుణామూర్తి మదర్ థెరిసా

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): మానవత్వానికి మించిన సంపద లేదని చాటి చెప్పిన కరుణామూర్తి మదర్ థెరిసా అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కొనియాడారు. మంగళ వారం ఆమె జయంతి సందర్భంగా మంత్రి లోకేష్ ఘనంగా నివాళు లర్పించారు. కష్టాల్లో ఉన్నవారికి, పేదలకు, అభాగ్యులకు సేవ చేయడాన్నే పరమావధిగా భావించి, జీవితం మొత్తం సేవకే అంకితం చేసిన సేవామూర్తి మదర్ థెరిసా అన్నారు. ఆ దయామయి స్మృతికి ఘననివాళులు అర్పిస్తున్నానన్నారు.

## ఉపాధ్యాయలోకానికి స్ఫూర్తి మీరు

**- నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత శ్రీదేవికి మంత్రి లోకేష్ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన మాదాబత్తుల తిరుమల శ్రీదేవికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. శ్రీదేవి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా నేషనల్ అవార్డుకు ఎంపిక కావడం మన రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం పండిట్ నెహ్రూ మున్సిపల్ హైస్కూలు హెడ్మాస్టర్‌గా పనిచేస్తున్న శ్రీదేవి టీచర్ Come to learn- go to serve the nation నినాదంతో వినూత్న బోధనా పద్ధతితిలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు ఉపాధ్యాయలోకానికి స్ఫూర్తిగా నిలుస్తుందని మంత్రి లోకేష్ కొనియాడారు.

## విశాఖకు అరుదైన ఘనత

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి (చైతన్యరథం): ఒకేసారి రెండు యుద్ధ నౌకలు జాతికి అంకితం చేయడం ఇండియన్ నేవీ చరిత్రలో ఇదే తొలిసారని, ఆ అరుదైన ఘనత విశాఖకు దక్కిందని విశాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డా.డోలా. శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఐఎన్ఎస్ ఉదయగిరి, హిమగిరి నావికాదళంలో చేరడం శు భపరిణామం అన్నారు. వీటితో విశాఖ నగర ఖ్యాతి మరింత పెరిగింది. హిమగిరి, ఉదయగిరి చేరికతో భారత నౌకాదళం పోరాట సంసిద్ధత మరింత



పెరుగుతుందని మంత్రి డా.స్వామి అన్నారు.

# తెలుగింటి ఛానల్ ఈటీవీ

**- సీఎం చంద్రబాబు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): తెలుగింటి ఛానల్ ఈటీవీ 30 ఏళ్ళు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన ఛానల్ యాజమాన్యానికి, ఉద్యోగులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు శు భాకాంక్షలు తెలిపారు. ఈటీవీ– మీటీవీ అంటూ తెలుగు ప్రజలకు ఆహ్లాదకరమైన వినోదాన్ని పంచుతూ...మూడు దశాబ్దాల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. తెలుగు భాషకు, మన సంస్కృతి సాంప్రదాయాలకు, పండుగలు, కట్టుబాట్లకు పెద్దపీట వేస్తూ.. అన్ని వర్గాల ప్రజలను అలరించే కార్యక్రమాలను అందించడంలో ఈటీవీకి మరేదీ సాటి లేదు. పాడుతా తీయగా వంటి అనేక కార్యక్రమాల ద్వారా ఎంతోమంది ప్రతిభావంతులు వెలుగులోకి



వచ్చారు. ఎన్ని 24 గంటల న్యూస్ ఛానల్స్ వచ్చినా ఈటీవీ 9 పీఎం న్యూస్ బులెటిన్ తెలుగునాట ఇప్పటికీ నెంబర్–1గానే నిలుస్తుంది. 9గంటల బులెటిన్ చూస్తే చాలు...రోజంతా ఏం జరిగిందో తెలుసుకోవచ్చు అనే విధంగా ఒక బ్రాండ్‌ను సృష్టించుకుంది. రామోజీరావు ఆశయాలను, ఆలోచనలను, విలువలను కొనసాగిస్తూ....నటీనటులు, దర్శక నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, సిబ్బంది కృషితో ఈటీవీ ఉన్నత స్థాయికి ఎదిగింది. సరికొత్త ఉత్సాహంతో, టీమ్ వర్క్ తో...ఈటీవీ ప్రయాణం మరింత విజయవంతం అవ్వాలని, ప్రజలను మరింతగా అలరించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

### రాష్ట్ర ప్రజలకు మంత్రుల

# వినాయక చవితి శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజలంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ వినాయక చవితి అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు పండుగలు ప్రతీకలన్నారు. ప్రతి ఇంటి నుంచీ మొదలుకొని ప్రతి వీధి వరకు వినాయక చవితి పండుగ ఆనందోత్సాహాలను పంచుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త






ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. వినాయక చవితి అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదని భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రజలను ఏకం చేసి, వారిలో జాతీయ భావాన్ని నింపేందుకు దోహదపడిన ఒక సామాజిక స్ఫూర్తి అన్నారు. అటువంటి గణనాథుని మండపాలకు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాజధాని అమరావతి.. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరంతో సహా ప్రభుత్వం తలపెట్టే అన్ని మంచి కార్యక్రమాలకు సైతం విఘ్నాలు తొలగి, అప్రతిహతంగా ముందుకు సాగుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దేశానికే తలమానికంగా నిలవాలని ఆ గణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

# సెప్టెంబర్ 7 చంద్రగ్రహణం

## తిరుమల శ్రీవారి ఆలయం మూత



తిరుమల (చైతన్యరథం): చంద్ర గ్రహణం కారణంగా సెప్టెంబర్ 7 మధ్యాహ్నం 3.30 గంటల నుండి 8వ వ తేదీ తెల్లవారుజామున 3 గంటల వరకు దాదాపు 12గం పాటు తిరుమల శ్రీవారి ఆలయాన్ని మూసివేయనున్నారు. 7వ తేదీ రాత్రి 9.50 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 8న వేకువజామున 1.31 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ.

తిరిగి 8 తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాతంతో ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహించనున్నారు. కాగా ఉదయం 6 గంటలకు శ్రీవారి దర్శనం భక్తులకు పునః ప్రారంభవుతుంది.

చంద్ర గ్రహణం కారణంగా సెప్టెంబర్ 7న ఆర్జితసేవలు రద్దు చేశారు. ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. 7వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, ఎస్వీ ఉద్యోగుల క్యాంటీన్, శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్–2, పీఏసీ–2 లలో అన్నప్రసాదాల వితరణ ఉండదు. తిరిగి 8వ తేదీ ఉదయం 8.30 గంటలకు అన్నప్రసాదాల పంపిణి పున: ప్రారంభమవుతుంది.

భక్తుల సౌకర్యార్థం ముందస్తుగా టీటీడీ అన్నప్రసాదం విభాగం ఆధ్వర్యంలో 30 వేల పులిహోర ప్యాకెట్లను 7 సాయంత్రం 4.30 గంటల నుండి పంపిణీ చేయనున్నారు.

ఇందులో భాగంగా శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న వైభవోత్సవ మండపం, రామ్ భగీచా, పీఏసీ–1, సీఆర్వో, ఏఎన్సీ ప్రాంతాల్లోని ఫుడ్ కౌంటర్లు, శ్రీవారి సేవా సదన్ వద్ద భక్తులకు అన్నప్రసాదం ప్యాకెట్లను అందిస్తారు.

# మట్టి విగ్రహాలతో వరల్డ్ రికార్డ్

- విజయవాడలో 7,730 వినాయక ప్రతిమల తయారీ
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పత్రాన్ని అందజేసిన సంస్థ ప్రతినిధులు
- మరింత భారీస్థాయిలో దసరా ఉత్సవాలు: ఎంపీ కేశినేని చిన్ని




విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగరం నిత్య చైతన్యంతో విరాజిల్లే నగరమని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. వినాయక చవితి సందర్భంగా 'పర్యావరణ హిత గణేష్ చతుర్థి జరుపుకుందాం పర్యావరణాన్ని కాపాడుదాం' అనే నినాదంతో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ సంయుక్తంగా ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో మంగళవారం ఎకో ఫ్రెండ్లీ గణేశా కార్యక్రమం చేపట్టింది. కళాశాల విద్యార్థులతో మట్టి గణేశుని విగ్రహాల తయారీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా ఇంచార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య, కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్, జాయింట్ కలెక్టర్ ఇలకియా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్‌లతో పాటు ఇతర అధికారులు మట్టి వినాయకులను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో 7,730 ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలు తయారు చేయటంతో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించినట్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్ల్యూబీఆర్-లండన్) భారత దక్షిణాది జాయింట్ సెక్రటరీ డా. యు.ఇలియాజర్ ప్రకటించారు. ఈ రికార్డు సాధనకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలుపుతూ రికార్డు సాధన సర్టిఫికెట్‌ను, పతకాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జిల్లా అధికారులతో పాటు ఇన్చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో ప్రజా ప్రతినిధులందరితో కలిసి విజయవాడ నగరాన్ని ముందు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీపీ రాజశేఖర్ బాబు విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి నగర ప్రజలకు వాటి ఉపయోగం పట్ల అవగాహన పెంచారు. ప్రజలకు ఉపయోగకరంగా వుండే ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఎన్టీఆర్ జిల్లాలో జరగటం చాలా ఆనందంగా వుందన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్తు కల్పించడానికి రూ.25 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే వినాయక చవితి ఉత్సవాలను ప్రజల ఉత్సాహంగా జరుపుకునేందుకు ఉచితంగా డిజె పర్మిషన్ ఇవ్వాలని నగర సీపీ రాజశేఖర్ బాబును కోరారు. అదే సమయంలో మండపాల దగ్గర శబ్ద, పర్యావరణ కాలుష్యం జరగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. విజయవాడలో ఏ కార్యక్రమం నిర్వహించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం సంపాదించటం ఒక అలవాటు గా మారిందన్నారు. విజయవాడ మరెన్నో రికార్డులు సృష్టించాలని ఆకాంక్షించారు. రాబోయే దసరా ఉత్సవాలు అధికారుల సహకారంతో భారీ స్థాయిలో చేయబోతున్నట్లు తెలిపారు. దసరా ఉత్సవాల సందర్భంగా అధికారుల సహకారంతో విజయవాడలో అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మరో గిన్నిస్ రికార్డ్ క్రియేట్ చేసేందుకు కలెక్టర్ లక్ష్మీశా తో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## మద్యం నిందితుల రిమాండ్ పొడిగింపు

విజయవాడ (చైతన్యరథం): మద్యం కుంభకోణం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగించారు. ఈ కేసులో 12 మంది నిందితులకు సెప్టెంబర్ 3వ తేదీ వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రిమాండ్ పొడిగించిన నేపథ్యంలో 12 మంది నిందితులను వివిధ జైళ్లకు పోలీసులు తరలించారు. ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు. మిగిలిన 9 మంది నిందితులను విజయవాడ జైలుకు... అలాగే మరో ఇద్దరు నిందితులను గుంటూరు జైలుకు పోలీసులు తరలించారు.

మద్యం కుంభకోణంలో కీలక ఆధారాలు లభ్యం కావడంతో.. ప్రధాన నిందితుల్లో ఒకరైన రాజ్ కసిరెడ్డి ఆస్తుల జప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రంగం సిద్ధం చేసింది. మద్యం విక్రయాలతో వచ్చిన ఆదాయంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీగా భూములను రాజ్ కసిరెడ్డి కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. వాటిని సైతం జప్తు చేసేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది.

# ఇద్దరు ఐపీఎస్‌లకు షాక్

- అవినీతి ఆరోపణల కేసులో సంజయ్‌కు రిమాండ్
- పీవీ సునీల్‌కుమార్ సస్పెన్షన్ పొడిగింపు







అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో చట్టాలను ఉల్లంఘించి అడ్డగోలు వ్యవహారాలు నడిపిన ఇద్దరు ఐపీఎస్ అధికారులకు మంగళవారం గట్టి షాక్ తగిలింది. జగన్ జమానాలో అగ్నిమాపక శాఖ చీఫ్‌గా, సీఐడీ అధిపతిగా పనిచేసిన ఐపీఎస్ అధికారి సంజయ్‌కు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించగా, మరో సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై సస్పెన్షన్‌ను రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది.

వైసీపీ హయాంలో అగ్నిమాపక శాఖ చీఫ్‌గా, సీఐడీ అధిపతిగాను సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కూటమి ప్రభుత్వానికి రెండు వేర్వేరు నివేదికలు సమర్పించిన సంగతి తెలిసిందే. గత వైసీపీ హయాంలో సంజయ్ పనిచేసినప్పుడు ఈ అవినీతి ఆరోపణలు బయటపడ్డాయి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ఆయా వర్గాలకు అవగాహన కల్పించడం విషయంలో ప్రభుత్వ నిధులను సంజయ్ దుర్వినియోగం చేసినట్లు అభియోగాలు నమోదు అయ్యాయి. అలాగే అగ్నిమాపక శాఖలో ఎన్‌వోసీలు ఇచ్చేందుకు ముఖ్యంగా మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, ట్యాబ్‌ల కొనుగోళ్ల విషయంలో ఆ శాఖ అధిపతిగా ఉంటూ భారీ అవినీతికి పాల్పడినట్లు తేలింది. ప్రైవేటు సంస్థలతో కుమ్మక్కై కొన్ని కోట్ల మేర అవినీతికి పాల్పడ్డారని సంజయ్ పై కేసు నమోదైంది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సంజయ్ తొలుత ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది జనవరి 30న హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అయితే, హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో ప్రభుత్వం సవాలు చేయగా.. సర్వోన్నత న్యాయస్థానం వాటిని కొట్టివేసింది. మూడు వారాల్లోగా కోర్టులో లొంగిపోవాలని, ఆ తర్వాతే సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే ఐపీఎస్ సంజయ్ ఏసీబీ కోర్టులో లొంగిపోయారు. ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం కోర్టులో హాజరయ్యారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. సెప్టెంబర్ 8 వరకు రిమాండ్ విధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల అనంతరం ఏసీబీ అధికారులు సంజయ్‌ను విజయవాడ జైలుకు తరలించారు.

### సునీల్ సస్పెన్షన్ పొడిగింపు

మరో సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై సస్పెన్షన్‌ను రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 24వ తేదీ వరకు సస్పెన్షన్ పొడిగిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారన్న ఆరోపణలు రుజువు కావడంతో సునీల్‌ను ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేసింది. రెండు రోజుల్లో సస్పెన్షన్ ముగియనుండటంతో రివ్యూ కమిటీ దీనిపై సమీక్ష నిర్వహించింది. అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఆయనపై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. అదే సమయంలో గతంలో ఎంపీగా ఉన్న ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసులో గుంటూరు నగరపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని కమిటీ తన నివేదికలో ప్రస్తావించింది. ఈ కేసులు కీలక దశలో ఉన్నందున సస్పెన్షన్ ఎత్తివేస్తే సునీల్ కుమార్ సాక్ష్యాధారాలను తారుమారు చేసి, దర్యాప్తును ప్రభావితం చేసే ప్రమాదం ఉందని కమిటీ అభిప్రాయపడింది. కమిటీ సిఫార్సుల ఆధారంగా సస్పెన్షన్ పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు.

### చంద్రబాబు, లోకేష్ కృషితో

# విద్యా వ్యవస్థలో సమూలా మార్పులు

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం
- గత ఐదేళ్లు డీఎస్సీ పేరుతో జగన్‌రెడ్డి దగా చేశాడు
- ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా మోసం చేశాడు
- కూటమి వచ్చాక తొలి సంతకం మెగా డీఎస్సీపైనే
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- మెగా డీఎస్సీ విజయంపై సీఎంకు అభినందనలు



మంగళగిరి (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు మంత్రి కొల్లు రవీంద్ర కృతజ్ఞతలు తెలిపారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ అధికా రంలోకి వచ్చిన రోజు నుంచి సూపర్‌సిక్స్ హామీలు అమలు చేస్తు న్నాం. తాజాగా మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేశాం. నమ్మి ఓట్లు వేసిన యువతకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల్లో 90 శాతానికిపైగా చంద్రబాబు ముఖ్యమం త్రిగా ఉన్నపుడు ఇచ్చిన డీఎస్సీలతో సెలెక్ట్ అయిన వారేనని తెలిపారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి విద్యా మంత్రి నారా లోకేష్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. బదిలీల విషయంలో కూడా అత్యంత పారదర్శకతను పాటించాం. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విద్యా రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించాడని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే 2.50 లక్షల ఉపాధ్యాయ పోస్టుల్ని భర్తీ చేస్తానని చెప్పిన జగన్ రెడ్డి తర్వాత దగా చేశాడు. నాలుగేళ్లు డీఎస్సీ గురించి ఆలోచించకుండా.. చివరి ఏడాది డీఎస్సీ పేరుతో యువతను మాయ చేశాడు. ఎయిడెడ్ విద్యా వ్యవస్థను ఛిన్నా భిన్నం చేసి ఆస్తులను కబ్జా చేయడానికి కుట్రలు చేశాడు. ఎయి డెడ్ స్కూళ్లలో చదువుకుంటున్న 2 లక్షల మంది విద్యార్థుల జీవితా లను ఛిద్రం చేశాడని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దేశంలోనే అత్యుత్తమ విద్యా ప్రమాణాలు కలిగిన రాష్ట్రాల్లో ఏపీ 3వ స్థానంలో ఉంటే.. గత ఐదేళ్ల నిర్వాకంతో 19వ స్థానానికి దిగజారిపోయిందన్నారు. కూటమి పాలనలో ఉపాధ్యా యులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాం. పేరెంట్ టీచర్ మీటింగ్ ద్వారా రికార్డులు సృష్టించాం. యూనిఫాం, బుక్స్ అందిం చాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం అందించడం ద్వారా స్కూళ్లలో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు.

### కార్యకర్తలకు అండగా ఉంటాం

## పనిచేసే వారికే పదవులు

- కర్నూలు పార్లమెంటరీ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



కర్నూలు(చైతన్యరథం): పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు అధిష్టానం కచ్చితంగా పదవులు ఇస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలో మంగళవారం కర్నూలు పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి టీజీ భరత్, హిందూపురం ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, టీడీపీ సీనియర్ నాయకుడు కేఈ కృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, రాష్ట్ర పార్టీ నాయకులు పాల్గొన్నారు. మంత్రి మండిపల్లి మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న, పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే పదవులు కూడా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా నుంచి వచ్చిన టీడీపీ నియో జకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టపడిన వారికే పదవులు

**పార్టీ కమిటీల్లో యువత, మహిళలకు పెద్దపీట**

**కార్యకర్తలకు లోకేష్ అండగా ఉంటున్నారు**

**వైసీపీ పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి లేదు**

**వచ్చే నెల 6న అనంతపురంలో బహిరంగసభ**

**సూపర్ సిక్స్ సూపర్‌హిట్‌ను విజయవంతం చేయాలి**

**మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**



అనంతపురం(చైతన్యరథం): పార్టీ కోసం కష్టపడిన వారికే పద వులని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. అనంతపురంలో టీడీపీ పార్లమెంటరీ సమా వేశంలో ఎన్నికల త్రిసభ్య కమిటీ సభ్యులు మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి, అనంతపురం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు, పార్టీ కమిటీల్లో యువత, మహిళలకు జాతీయ అధ్య క్షుడు చంద్రబాబు, యువనేత నారా లోకేష్ పెద్దపీట వేస్తున్నారు. పార్టీలో ఎంత పెద్ద నాయకులైనా కేఎస్ఎస్ సభ్యుడిగా ఉండాలి. పార్టీలో పదవులు ఆశించడం తప్పు కాదు.. పదవి ఎవరికిచ్చినా అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా యువనేత లోకేష్ అండగా ఉంటు న్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం లోకేష్ బీమా తీసుకొచ్చారు. చనిపోయిన కార్యక ర్తల పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో, అనంతపురం జిల్లాలో అరాచకం తప్ప అభి వృద్ధి శూన్యం. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తు న్నాం. సూపర్‌సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయి. వచ్చే నెల 6న అనంతపురంలో జరిగే సూపర్‌సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మెగా డీఎస్సీతో నిరుద్యోగుల కల సాకారం

- ఇచ్చిన మాట నిలుపుకున్న ప్రభుత్వం
- లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో సంస్కరణలు
- 13 డీఎస్సీలతో చంద్రబాబు చరిత్ర సృష్టించారు
- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ



మంగళగిరి (చైతన్యరథం): యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించినట్లు, ప్రతిఏటా మెగా డీఎస్సీ నిర్వహించి, యువ ఉపాధ్యాయులతో రాష్ట్ర విద్యారంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడం ప్రభు త్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో గత 14 నెలలుగా విద్యారంగంలో అనేక సం స్కరణలు అమలవుతున్నాయని చెప్పారు. విద్యార్థులకు అవసర మైన మౌలిక సదుపాయాలు, స్టూడెంట్–టీచర్ రేషియోను సమతుల్యం చేసేందుకు ఉపాధ్యాయ నియామకాలు కీలకమని నమ్మే లోకేష్ యువత కలలను నిజం చేశారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమ 14 ఏళ్ల పాలనలో 13 డీఎస్సీల ద్వారా 1,96,619 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి చరిత్ర సృష్టించారని, ప్రస్తుతం విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల్లో అధిక శాతం ఆయన హయాంలో నియమితులైన వారేనని తెలిపారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు**

గత జగన్‌రెడ్డి ప్రభుత్వం మెగా డీఎస్సీ హామీ ఇచ్చి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యారంగాన్ని నాశనం చేసింద ని విమర్శించారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలాగా నిలబెట్టడం, మరుగుదొడ్లు శుభ్రం చేయించడం, ఎన్నికల విధుల నుంచి తప్పించడం, మధ్యాహ్న భోజన పథకం బాధ్యతలు అప్పగించడం వంటి చర్యలతో ఉపాధ్యాయుల గౌరవాన్ని దెబ్బ తీశారని ఆయన ఆరోపించారు. కోడిగుడ్ల సరఫరాలో జాప్యం జరిగినప్పుడు ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

**విద్యారంగంలో సంస్కరణలు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో అనేక చర్యలు చేపట్టిందని వివరించారు. సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో 729 నాన్–టీచింగ్ స్టాఫ్ పోస్టుల భర్తీ, 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించడం, 700 కోయభారతి టీచర్ పోస్టుల భర్తీ, 476 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3,619 కాంట్రాక్టు లెక్చరర్ల సేవల పునరుద్ధరణ, ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించేందుకు ఆరు రకాల బదుల విధానాన్ని తొమ్మిది రకాల బదులుగా మార్పు చేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

**మెగా డీఎస్సీతో మాట నిలుపుకున్నారు**

జగన్‌రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించినా లోకేష్ ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. టీచర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎంతమంది పిల్లలైనా తల్లికి వందనం విజయవంతంగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో ప్రతి బిడ్డ చదువుకోవాలనే లక్ష్యంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర యువతను భావి భారతపౌరులుగా తీర్చిదిద్దటమే తెలుగుదేశం పార్టీ ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు.

# స్థానిక ఎన్నికల్లోనూ జెండా ఎగురవేద్దాం

**కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



శ్రీకాకుళం(చైతన్యరథం): నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత స్థానాన్ని పార్టీ అధిష్ఠానం కల్పిస్తుందని వ్యవసా య మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా పార్లమెంటు విస్తృత స్థాయి సమావేశానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, హెూం మంత్రి వంగల పూడి అనిత, శాసనసభ్యులుతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సమష్టిగా ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త పనిచేసి త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగుర వేద్దామని పిలుపునిచ్చారు. అధికారం వచ్చిందన్న ఆనందం కంటే బాధ ఎక్కువగా ఉందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వైసీపీ నేతలు విచ్ఛిన్నం చేశారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సమర్థవంతమైన నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్ని సంక్షేమ పథకా లు అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజల ఆశలను వమ్ము చేయ కుండా సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశం లో విప్ బెందాలం అశోక్, ఎమ్మెల్యేలు గొండు శంక ర్, గౌతు శిరీష, కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నా రు. నాయకులు, కార్యకర్తల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు.

# వర్షాలపై అప్రమత్తం

**- అధికారులతో హెూంమంత్రి సమీక్ష**



విశాఖపట్నం (చైతన్యరథం): బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తమయింది. అధికారులతో మంగళవారం హెూం మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని దిశా నిర్దేశం చేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకర హెూర్డింగ్లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచించారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకైనా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

# స్మార్ట్ రేషన్‌కార్డులతో అక్రమాలకు చెక్

**- పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ**

**- మంత్రి పొంగూరు నారాయణ**



నెల్లూరు (చైతన్యరథం): ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృ ద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తుందని పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 48వ డివిజన్ పొర్లుకట్ట వద్ద మంగళవారం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతు న్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా చంద్రబాబు పాలన సాగుతోందన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసు కుంటోందని తెలిపారు. పేదలకు ఇచ్చే నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్‌కార్డులను ప్రవేశ పెట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలకు ఉచిత స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. ముందుగా తొమ్మిది జిల్లాలు శ్రీకాకుళం, విజ యనగరం, విశాఖ, కృష్ణా, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇస్తున్నామని, త్వరలోనే మిగతా అన్ని జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తామన్నా రు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 28 వార్డులలో, 69 రేషన్ షాపుల ద్వారా ప్రజలకు బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న ట్లు తెలిపారు. 25 నుంచి 31 వరకు ఇంటింటికీ స్మార్ట్ కార్డులు పంపిణీ జరుగుతుందని, సెప్టెంబర్ 1 తరువాత రేషన్ షాపుల వద్ద పంపిణీ చేస్తామని చెప్పారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 63,419 కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులకు ఎటువంటి పైకం చెల్లించనవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కమిషనర్ నందన్, ఆర్డీవో అనూష, ఏపీ స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ పట్టాభి రామిరెడ్డి, డిప్యూటీ మేయర్లు రూప్‌కుమార్ యాదవ్, తహసీన్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 48వ డివిజన్ ప్రెసెండిట్ పెంచల బాబు, ఇన్‌చార్జ్ కీర్తి, బూత్ కన్వీనర్ హుసేన్‌బాషా, గోపి, ఇంతియాజ్, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోళ్లు నిలిపివేశారు

**కొన్న వాటికి నగదు జమచేయాలి - ప్రజావినతుల్లో రైతు వినతిపత్రం**





మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమం మంగళవారం సమస్యలపై అర్జీలు స్వీకరించారు. తమ గ్రామంలో కౌలుకు నల్ల బర్లీ పొగాకు సాగు చేస్తే ప్రైవేటు కంపెనీ వారు ధర తగ్గించి తక్కువకు కొనుగోలు చేసి మోసం చేశారని ప్రకాశం జిల్లా పామూరు మండలం కోడిగుంపుల గ్రామానికి చెందిన కోప్పల్లి నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. పొగాకు అమ్మకం జరిగి దాదాపు రెండు నెలలు అవుతున్నా ఇంతవరకు తమకు రావాల్సిన డబ్బును ఇవ్వలేదని తెలిపారు. తనతో పాటు తమ గ్రామంలో అనేక మంది రైతులది ఇదే పరిస్థితి. పామూరు మండలంలో దాదాపు వెయ్యి క్వింటాల వరకు పొగాకు నిల్వలు ఉన్నాయని వివరించారు. దయవుంచి పొగాకు నిల్వలు కొనుగోలు చేయా లని, కొనుగోలు చేసిన వాటికి నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ పెద్దిబోయిన వాణి వెంకట శివప్రసాద్, ఏపీ టైలర్స్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఆకాశపు స్వామి అర్జీలు స్వీకరించారు.

**ఉమ్మడి దారిని మూసివేశారు**

తన తండ్రి కుంభగిరి పోలయ్యకు ఖాతా నం.773, సర్వే నం.243/1లో 0.94 సెంట్ల భూమి ఉండగా పాటిబండ్ల రవీం ద్రబాబుకు 2008లో రూ.0.87 1/2 సెంట్లు స్థలం అమ్మాడని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లింగసముద్రం మండ లం వీరారఘవునికోట గ్రామానికి చెందిన పుటికలపూడి జ్యోతి తెలిపింది. మిగిలిన స్థలాన్ని ఇద్దరికి జాయింట్ హక్కుగా ఉమ్మడి దారి వదులుకోవాలని లిఖితపూర్వకంగా నిర్ణయించుకున్నారు. మిగిలిన స్థలాన్ని 2024లో పంగా చెన్నపనాయుడు కొనుగోలు చేశాడు. ఆ ఉమ్మడి దారికి అతనికి సంబంధం లేదు. మార్చి 2025లో పంగా చెన్నపనాయుడు 30-40 ట్రక్కుల మట్టి వేసి దారిని మూసివేశారు. ఈ విషయమై తహశీల్దారు కార్యాలయం లో ఫిర్యాదు చేయగా 2025 ఏప్రిల్ 23న సర్వే సిబ్బంది కొలతలకు వచ్చినప్పుడు వివాదం చోటుచేసుకుంది. ఆ సమ యంలో చెన్నపనాయుడు, అతని అన్న చిన బ్రహ్మయ్యలు గొడవ కు దిగారు. తన తండ్రిపై దాడి చేసేందుకు యత్నించారు. తనను అసభ్యకరంగా తాకి దుర్భాషలాడుతూ బెదిరించారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

**మరో మహిళతో భర్త**

తమ గ్రామానికి చెందిన జొన్నలగడ్డ మేసయ్య పెద్ద కుమా రుడితో 25-02-2022న వివాహం జరిగిందని బాపట్ల జిల్లా చుండూరు మండలం పెనుగుదురుపాడు గ్రామానికి చెందిన బి.మానస తెలిపింది. రూ.1.80 లక్షల నగదు కట్నం, ఉంగ రం, విలువైన సామగ్రి ఇచ్చినట్లు చెప్పింది. మూడు నెలల తర్వాత తన భర్త మరో మహిళతో ఫోన్ ద్వారా పరిచయం పెంచుకుని ఆమె దగ్గరే ఉంటున్నాడు. అత్తమామలు దీనిని సమ ర్థిస్తూ తన భర్తకు వత్తాసు పలుకుతున్నారని ఫిర్యాదు చేసింది. గ్రామ పెద్దలకు వివరించినా వారిని కూడా ఎదిరించారు. తమ సమస్యపై స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని వివ రించారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

# ఏపీ ఆరోగ్య రంగంలో నవశకం

- సీఎం ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలి
- ప్రజారోగ్య పరిరక్షణకు ఖాళీలను భర్తీ చేయాలి
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్
- సాధారణ బదిలీల తీరుపై హర్షం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో నూతన శకాన్ని ఆవిష్కరించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం తపిస్తున్నారని, వైద్య శాఖ ఉద్యోగులు వైఖరిని మార్చుకుని ముఖ్యమంత్రి ఆలోచనలు, ఆధునికత, వేగానికనుగుణంగా పని చేయాలని వైద్య ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో ఉన్నతాధికారులతో పలు విషయాలపై సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సృజనాత్మకత, ఆధునిక సాంకేతిక విజ్ఞాన అవలం బన, ఆవిష్కరణల ఆధారంగా ప్రజారోగ్యాన్ని కొత్తపుంతలు తొక్కిం చడానికి అహర్నిశలూ కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన బాటలో నడవడానికి ప్రభుత్వ వైద్యులు, ఇతర సహాయక సిబ్బంది కంకణబద్ధులు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

**ప్రజాసమస్యలపై తక్షణ స్పందన అవసరం**

తాము విధులు నిర్వహిస్తున్న తీరు ముఖ్యమంత్రి ఆశయాల సాధనకు తోడ్పడుతుందా లేదా అనే వైద్యులు, ఇతర సిబ్బంది ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకుసాగాలని సూచించారు. బండి నడుస్తోందిలే అన్న రీతిలో కాకుండా యావత్తు సిబ్బంది వినూత్నంగా ఆలోచించి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేయా లని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, సామాన్యులు పలు ప్రజాసమస్యలను తన దృష్టికి తెచ్చినప్పుడు వాటిని సంబంధిత అధికారులు శీఘ్రమే పరిశీలించి తగు సమాచారాన్ని అందజే యాలని, ఈ విషయంలో ఆలస్యం జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలు పట్టించుకోకపోతే అది



ప్రజాస్వామ్య ఉల్లంఘనకిందకు వస్తుందని, ఈ విషయంపై వైద్యులు, అధికా రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**సాధారణ బదిలీల తీరుపై మంత్రి హర్షం**

నేటి సమీక్షలో భాగంగా ఈ ఏడాది జూన్‌లో వైద్యారోగ్య శాఖ చేపట్టిన సాధారణ బదిలీల తీరు, ఫలితాలపై మంత్రి విభాగాధి పతులతో చర్చించారు. 7,200కు పైగా వైద్యులు, పాలనా సిబ్బం ది బదిలీ చేయగా వారిలో నిర్ణీత గడువులో 99 శాతం మంది కొత్త పోస్టింగులలో చేరినట్లు ఉన్నతాధికారులు వివరించారు. నియమాల మేరకు వివాద రహితంగా భారీ స్థాయిలో సాధారణ బదిలీల ప్రక్రియను విజయవంతంగా ముగించినందుకు విభాగాధి పతులను, అధికారులను అభినందించారు. గతానికి భిన్నంగా వివాద రహితంగా బదిలీలు జరిగాయనడానికి 99 శాతం మంది ఉద్యోగులు బదిలీ ఆదేశాలను ఆమోదించడం నిదర్శనమన్నారు.

**ఖాళీలను భర్తీ చేయాలి**

విభాగాల వారీగా వివిధ స్థాయిల్లో మంజూరైన పోస్టులు, ఖాళీలను మంత్రి సమీక్షించారు. గతేడాది జూన్ నుంచి వివిధ విభాగాలు చేపట్టిన నియామకాల వివరాలను మంత్రి తెలుసుకు న్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన ఖాళీలను ప్రణాళికా బద్ధంగా భర్తీ చేయాలని ఆదేశించారు. ఆయుష్, మందుల నియంత్రణ విభాగం, ఆహార పదార్థాల కల్తీ నిరోధక విభాగాల్లో భారీగా ఉన్న ఖాళీలను భర్తీ చేసి ఈ విభాగాలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారంలో జిల్లాల్లో అధికారులు స్పందించిన తీరు సంతృప్తినివ్వలేదన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మిన హా మిగతా చోట్ల ఎక్కడా అధికారులెవరూ పట్టించుకోకపోవడం తగదని హితవు పలికారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను ఆసుపత్రుల్లో ప్రవేశపెట్టినట్లయితే రిపోర్టులు వెంటనే రోగులకు పంపించేందుకు సులువవుతుందని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖలో క్రమంగా వినూత్న ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావా ల్సిన అవస రముందన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, 10 విభాగాధిపతులు, ఇతర ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.

**డీఎంఈకి మంత్రి అభినందనలు**

ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న వైద్య విద్య సంచా లకులు(డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) నరసింహను వైద్య ఆరోగ్య శాఖామంత్రి ప్రశంసించారు. కీలకమైన డీఎంఈ పదవిలో డాక్టర్ నరసింహం వివాదరహితుడిగా సేవలందించా రని, క్లిష్టత ర బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని అభి నందించా రు. అధికారం కోసం ఆరాటపడకుండా ప్రభుత్వం తన కిచ్చిన బాధ్యతలిలు చిత్తశుద్ధితో నిర్వహించారని కొనియాడారు. మంచి నిపుణుడైన సర్జన్‌గా పేరుగాంచిన ఆయన పదవీ విరమణానం తరం తన సేవలు ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు.

## దివ్యాంగుల పెన్షన్లపై వైసీపీ దుష్ప్రచారం

- ఐదేళ్లలో వారికి ఏమి చేశారో జగన్ చెప్పాలి
- వారి సంక్షేమం కోసం చంద్రబాబు చర్యలు
- పింఛన్లను పెంచి బాసటగా నిలిచారు
- విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి



మంగళగిరి (చైతన్యరథం): వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం దివ్యాంగుల పెన్షన్లపై తప్పుడు ప్రచారం చేస్తోందని విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో జగన్, ఆ పార్టీ నాయకు లపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దివ్యాంగుల సంక్షేమంపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వైసీపీ దురుద్దేశపూర్వకంగా వక్రీకరిస్తోందని మండిపడ్డారు. గత వారం పది రోజులుగా వైసీపీ నేతలు, వారి అనుకూల మీడియా అసత్య ఆరోపణలతో రాష్ట్రంలోని దివ్యాంగులను అయోమయంలోకి నెట్టి కపట ప్రేమ చూపిస్తున్నాడన్నారు. ఐదేళ్ల పాలనలో దివ్యాంగులకు ఏమి చేశారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు రిజర్వేషన్లు కానీ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగుల పింఛన్లను గణ నీయంగా పెంచారు. సాధారణ పింఛన్లు రూ.4 వేలు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కి, పూర్తిగా మంచా నికి పరిమితమైన వారికి రూ.15 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలకు పెంచారని తెలిపారు. అలాగే విభిన్న ప్రతిభావం తుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నది చంద్రబాబు ప్రభుత్వమేనని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి పాలనలో దివ్యాంగులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందే కాక మళ్లీ ఇప్పుడు తప్పుడు వార్తలతో వారి మనో భావాలను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి పింఛన్ రద్దు చేశారని ఫేక్ వీడియో తీయించి.. వైసీపీ నాయకు లు, వారి అనుకూల మీడియా, సోషల్ మీడియాను వేదికగా చేసు కుని దుష్ప్రచారం చేసిందన్నారు. కానీ రెండు రోజుల తరువాత ఆ వ్యక్తి రెండు చేతులు బాగానే ఉండి డ్యాన్స్ చేస్తున్న వీడియో బయటపడిందని తెలిపారు. ఇలాంటి అబద్ధాలతో దివ్యాంగులను కన్నీళ్లు పెట్టించడం అమానవీయమని వ్యాఖ్యానించారు. నిజమైన దివ్యాంగులకు న్యాయం చేస్తూనే.. నకిలీలను బయటపెడతామని స్పష్టం చేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారు. రాబోయే నాలుగేళ్లలో దివ్యాంగుల కార్పొ రేషన్ ద్వారా మరిన్ని పథకాలు, ఉద్యోగావకాశాలు కల్పించబో తున్నాం. దివ్యాంగ సోదరులు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## పార్టీ కమిటీలపై అభిప్రాయ సేకరణ

- చంద్రబాబు నిర్ణయం మేరకు ఏర్పాటు
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- నెల్లూరు పార్లమెంట్ సమావేశానికి హాజరు



నెల్లూరు(చైతన్యరథం): నెల్లూరు జిల్లా పార్లమెంటు విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన త్రిసభ్య కమిటీ సభ్యులు రెవె న్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, దుండి రాకేష్, చంద్ర గిరి ఎమ్మెల్యే పులివర్తిలను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆహ్వానించారు. జిల్లాలోని అందరు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారి అభిప్రాయాలను కమిటీ సభ్యులకు తెలిపారు. పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రారంభమైన సమావేశంలో ఆనం మాట్లాడుతూ అభిప్రాయాల ను సేకరించిన అనంతరం రిపోర్ట్ జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబుకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన రిపోర్టు ఆధారంగా చంద్రబాబు నిర్ణయం మేరకు పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి నేతలు, స్థానిక ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపైనా జగన్‌రెడ్డి వివక్ష

- దళిత పిల్లలు బాగుపడటం ఇష్టం లేదు
- వారిని అభినందించే సంస్కారం లేదు
- టీడీపీ పాలనలోనే వారికి ప్రాధాన్యం
- ఎన్టీఆర్ హయాంలోనే గురుకులాలు
- ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు

మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో దళిత, పేద విద్యార్థులకు భవిష్యత్‌పై కొత్త ఆశలు కలుగుతున్నాయని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం ప్రభుత్వం విద్యను అందిస్తోందన్నారు. గురుకుల పాఠశాలల్లో కష్టపడి చదివి ఐఐటీ, నీట్ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షల్లో రాణించిన 55 మంది ప్రతిభావంతులైన



విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కొక్కరికి లక్ష రూపాయల బహుమతి అందజేశారు. గురుకులాల్లో చదువుతున్న 1,17,600 మంది విద్యార్థులు టెన్త్‌లో 89.5 శాతం, ఇంటర్‌లో 94.2 శాతం ఉత్తీర్ణత సాధిం చారు. అలాగే నీట్ పరీక్షలో 31 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం ఈ విద్యా విధానం ఎంత సమర్థవంతమైందో చూపిస్తుందన్నారు. ఈ ఏడాది 1500 మంది విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. స్వర్గీయ ఎన్టీఆర్ 1983లో గురుకుల పాఠశాలలను స్థాపించారని, టీడీపీ పాలనలోనే వాటికి అధిక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, శెట్టి గోపీనాథ్ ఐపీఎస్, గంధం చంద్రుడు ఐఏఎస్, రాజ్‌కుమార్ ఐపీఎస్ వంటి వారు వీటిల్లో చదివిన వారేనని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దళిత విద్యార్థుల విజయాలపై ఒక్క ట్వీట్ కూడా చేయలేదు. దళిత పిల్లల చదువు, అభివృద్ధి ఆయన కు ఇష్టం లేదా? జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల విద్యపై ఎలాంటి శ్రద్ధ చూపలేదన్నారు. రాజకీయ ప్రయో జనాల కోసం ఐపీఎస్ అధికారులను వాడుకుని వారిని జైలుపాలు చేశారని విమర్శించారు.

### రాష్ట్ర ప్రజలకు మంత్రి అచ్చెన్నాయుడు
# వినాయక చతుర్థి శుభాకాంక్షలు



టెక్కలి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజలంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలని అన్నారు. ఈ వినాయక చవితి అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ఈ పండుగ ప్రతీక అని, ప్రతి ఇంటి నుంచీ మొదలుకొని ప్రతి వీధి వరకు ఈ పండుగ ఆనందోత్సాహాలను పంచుతుందని అన్నారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి దారికొల్పే దేవుడని ప్రజలందరూ గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

# రాష్ట్రవ్యాప్తంగా మొదలైన చవితి సందడి

**● వినాయక చవితి పండగ శోభ - కొనుగోళ్లతో కళకళలాడుతున్న స్వీట్ షాపులు, మార్కెట్ ప్రాంతాలు**



భాద్రపద మాసం వచ్చిందంటే చాలు. వినాయక చవితి పండగ సందడి మొదలవుతుంది. పిల్లలు, పెద్దలు కలిసి నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఊరువాడ అంతా ఎంతో ఉత్సాహంగా విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తారు. చాలామంది తమ ఇళ్ళు, అపార్ట్‌మెంట్ ప్రాంగణాల్లో వినాయకుడి విగ్రహాలను పెట్టి పూజలు చేస్తుంటారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పండుగ శోభ సంతరించుకుంది. స్వీట్ షాపులు, మార్కెట్ ప్రాంతాలు కొనుగోళ్లతో కళకళలాడుతున్నాయి.

మట్టి వినాయకులని పూజించాలనే భావన ప్రజల్లో ప్రతి ఏటా పెరుగుతోంది. పర్యావరణ హితమైన గణనాథుల వైపు జనం మొగ్గు చూపుతున్నారు. నీటి కాలుష్యం గాలి కాలుష్యం తగ్గించాలని ఎకో ఫ్రెండ్లీ వినాయకులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులతో ప్రత్యేకంగా మట్టి గణనాథులను తయారు చేసి వితరణ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితికి మంచి క్రేజ్ ఉంది. పిల్లలు, పెద్దలు కలిసి ఈ పండుగ జరుపుకుంటారు. అటు తెలంగాణలో హైదరాబాద్ తర్వాత ఆంధ్రప్రదేశ్?లో విజయవాడలో అద్భుతంగా ఈ గణనాథుడి ఉత్సవాలు జరుగుతాయి. గణేషుడికి ఇష్టమైన స్వీట్స్, వంటలు చేసి నైవేద్యంగా పెడతారు. ఇందుకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు నగవాసులు క్యూ కట్టారు.

**సామాన్యులకు అందుబాటులో లేని ధరలు:**

విజయవాడలోని ప్రధాన మార్కెట్లు, ముఖ్యమైన రహదారుల కూడళ్లలో గరిక, వెలక్కాయలు, సీతాఫలాలు, అరటి పిలకలు సహా పూజకు అవసరమైన వస్తువులన్నీ విక్రయిస్తున్నారు. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వీటిని ఆటోలు, ద్విచక్రవాహనాల్లో తెచ్చి అమ్ముతున్నారు. పండుగల్లో ఇది మొదటిది కాబట్టి ఘనంగా చేసుకుంటామని ప్రజలు చెబుతున్నారు. మండపాల్లోని ఇప్పటికే ఆసక్తికరమైన వినాయకులు కొలువుదీరారని, స్నేహితులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకుంటామని అంటున్నారు. అటు పండుగ వేళ ధరలు మండుతున్నాయని పలువురు అంటున్నారు. మల్లెపూలు మూర 60 రూపాయలు చెబుతున్నారని, ఒక్కో కొబ్బరికాయ రూ.50 అని తెలిపారు. పండుగలు వస్తే ధరలు పెంచేస్తారని అన్నారు. సామాన్యులకు ధరలు అందుబాటులో లేవని, ఇలా అయితే పండుగ ఎలా చేసుకోవాలని నగర వాసులు అడుగుతున్నారు. వినాయక చవితికి బాగా వ్యాపారాలు ఉన్నాయని విక్రయదారులు చెబుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే స్వీట్లు, పూజ సామాగ్రి కొనుగోలుకు జనం వస్తున్నారని తెలిపారు. 10 రకాల పూజా వస్తువులు సెట్‌లుగా విభజించి ఒక్కొక్కటి రూ.100కి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. వర్షాలు ఎక్కువ కురువటం వల్ల కొన్ని వస్తువులు దొరకటం లేదని, అందుకే ధర కాసింత పెరిగిందని దుకాణాదారులు అన్నారు. అటు స్వీట్స్ దుకాణాల్లో కాంబో ప్యాక్‌లో అందుబాటులోకి వచ్చాయి. కేజీ నుంచి 20 కేజీల లడ్డూలు తయారు చేస్తున్నారు. ఈ సారి గిరాకీ పెరిగిందని స్వీట్స్ షాప్ నిర్వాహకులు చెబుతున్నారు.

## మట్టి వినాయక ప్రతిమలే పర్యావరణానికి మేలు

**●క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఇంటి వద్దకే మట్టి విగ్రహాలు పంపిణీ**



శ్రీకాకుళం (చైతన్యరథం): గణేశ్ చతుర్థి పండుగ వేడుకలు పర్యావరణహితంగా జరుపుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ప్రజాసదన్‌లో మంగళవారం పర్యావరణ ఇంజనీర్ బి.కరుణశ్రీ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను వాడటం ద్వారా నదీ జలాలు కలుషితం కాకుండా కాపాడవచ్చని, భక్తి-ప్రకృతి రెండింటినీ పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి స్పష్టం చేశారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఇంటి వద్దకే మట్టి విగ్రహాలు డెలివరీ అవుతాయని అన్నారు. మన భక్తిని ఆచరిస్తూనే పర్యావరణాన్ని కాపాడుకుందాం" అని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి - శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు బి.కరుణ, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి వివరించారు.

# క్రమశిక్షణతో పనిచేసే వారికి పార్టీలో పెద్దపీట

శ్రీకాకుళం (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన శ్రీకాకుళం పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు



రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, శాసనసభ్యులు కూన రవికుమార్, గౌతు శిరీషా, గొండు శంకర్, మార్క్ ఫెడ్ ఛైర్మన్ బంగారురాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ, బగ్గ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకు పార్టీలో



పెద్దపీట లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

**● రూ.2.24 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



సాలూరు (చైతన్యరథం): పేదలకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. మంగళవాం లబ్ధిదారులకు రూ.2,25,462 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ రెండు చెక్కులను అందజేశారు. నియోజకవర్గానికి చెందిన గౌడు రమేష్‌కి రూ. 1,62,000, లావుడి శ్రీనివాస శివాజీ పట్నాయక్‌కి రూ.63,462 మంజూరు చేయడం జరజిగిందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి తమ కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్య సమస్యల సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో దోహదపడిందని వారు పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రతి వ్యక్తికి మద్దతు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.

**పర్యావరణహితంగా గణేష్ నవరాత్రులు**

గణేష్ నవరాత్రి వేడుకలు అందరూ ఎంతో ఉత్సాహంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, కానీ పర్యావరణానికి హాని కలగకుండా జరుపుకోవడం మనందరి బాధ్యత అని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

# టీడీపీ బలోపేతానికి అనుబంధ కమిటీల ఏర్పాటు



శ్రీకాకుళం (చైతన్యరథం): టీడీపీ సంస్థాగతంగా బలోపేతానికి పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయిలో అనుబంధ కమిటీలు ఏర్పాటు చేస్తామని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. చిలకపాలెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుబంధ విభాగాల్లో చురుగ్గా పనిచేసేందుకు ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు ముందుకు రావాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టో మేరకు సూపర్ సిక్స్‌ను అమలు చేసినట్టు చెప్పారు. ఇటీవల అమలు చేసిన స్త్రీ శక్తికి అపూర్వ ఆదరణ లభించిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, డీసీఎంఎస్ ఛైర్మన్ చౌదరి అవినాష్, పార్టీ మండల అధ్యక్షుడు బెందు మల్లేశ్వరరావు, కళింగ కార్పొ రేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు, నేతలు వావిలపల్లి రామకృష్ణ, పైడి ముఖలింగం, గాలి వెంకటరెడ్డి, మెండ రాజారావు, చిలక రాము తదితరులు పాల్గొన్నారు.

**పారదర్శకంగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ**

మెగా డీఎస్సీతో ప్రభుత్వం పారదర్శకంగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తోందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని విద్యారంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. మెగా డీఎస్సీ జరగకుండా ఆపేందుకు మాజీ సీఎం జగన్మోహనరెడ్డి 24 కేసులు వేయించారని, వీటిని సమర్థవంతంగా తిప్పికొట్టినట్లు చెప్పారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు జరుపుకోండి

**●మచిలీపట్నంలో మట్టి గణనాథ విగ్రహాలను పంపిణీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ వినాయక చవితి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర మైన్స్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. మంగళవారం రాత్రి మచిలీపట్నం రామానాయుడుపేట సెంటర్ లో వాసుదేవ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణనాథ విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలువురు భక్తులకు స్వయంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో చలువ పందిళ్ల అనుమతులకు అనేక అవస్థలు పడే వారన్నారు. తమ ప్రభుత్వం అనుమతులను సరళీకృతం చేశామన్నారు. సింగిల్ విండో విధానంలో చలువ పందిళ్లకు అనుమతులు ఇవ్వడం జరుగుతోందన్నారు. అలాగే ఉత్సవ నిర్వాహకులపై ఆర్థిక భారం పడకుండా చలువ పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షులు లోగిశెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం... నేడు భారీ వర్షాలు



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల మధ్యకొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం మంగళవారం (ఆగస్ట్ 26) ఉదయం నాటికి అల్పపీడనంగా మారింది. వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల వెంబడి అల్పపీడనం ఏర్పడినట్లు ప్రకటన వెలువరించింది. ఇది రాబోయే 2 రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. దీని ప్రభావంతో రాగల మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. శ్రీకాకుళంజిల్లా కేంద్రంలో సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. భారీ వర్షానికి డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. ఆర్టీసీ కాంప్లెక్స్, రైతు బజార్, పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇలిసిపురం జంక్షన్, ఫారెస్ట్ ఆఫీస్, బొందిలిపురం రోడ్ లలో మోకాళ్ల లోతులో రోడ్లపై నీరు ప్రవహిస్తుంది. ఇక మంగళవారం కూడా శ్రీకాకుళంతోపాటు విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. అల్లూరి జిల్లా ఏజెన్సీలో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. అక్కడి వాగులు పొంగి పొర్లుతున్నాయి. జలపాతాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో జలపాతాల వద్ద అధికారులు ఆంక్షలు విధించారు. ముందు జాగ్రత్త చర్యగా చాపరాయి జలపాతం, సరియా జలపాతలకు టూరిస్టుల సందర్శనకు నిషేధం విధించారు.

# జీజీహెచ్ అభివృద్ధికి ఎమ్మెల్యే నసీర్ ముందడుగు

**●రోగులకు మెరుగైన సేవలందించే దిశగా ప్రయత్నాలు**

**●వైద్య శాఖ మంత్రిని కలిసి విన్నవించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే**

**●సానుకూలంగా స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రానికే తలమానికమైన గుంటూరు ప్రభుత్వాస్పత్రి సమగ్ర అభివృద్ధి కోసం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. పేద రోగులకు సంజీవనిగా ఉన్న ఈ ఆస్పత్రిలో వైద్య సదుపాయాల మెరుగుదల కోసం ఇప్పటికే అనేక సార్లు వైద్య శాఖ మంత్రితోపాటు వైద్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి ఎమ్మెల్యే నసీర్.. మంగళవారం సెక్రటేరియట్ లో మరోసారి మంత్రి సత్యకుమార్‌కు వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో పేద రోగులకు అత్యంత కీలకమైన వైద్య సేవలందిస్తోన్న గుంటూరు ప్రభుత్వాస్పత్రికి ఇప్పటి వరకు సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మంత్రి సత్యకుమార్ అందిస్తోన్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేస్తూ తీసుకున్న నిర్ణయాలతో జీజీహెచ్‌లో రోగులకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నామని వివరించారు. ఈ క్రమంలో మార్కాపురం పీడియాట్రిక్ సర్జరీ సెంటర్‌లో హెచ్ డీ ల్యాప్‌టాప్ సెట్, లాపరోస్కోపిక్ ఇన్‌స్ట్రుమెంట్ సెట్, మదనపల్లె జీజీహెచ్‌లోని పిల్లల శస్త్రచికిత్స నిపుణులు లేనందున అక్కడ హెచ్ డీ ల్యాప్ సెట్‌లు నిరుపయోగంగా ఉన్నాయని, వీటిని జీజీహెచ్‌కు తరలించాలని కోరారు. నెల్లూరులో 80 సిరంజి పంపులు ఉపయోగంలో లేవని, వీటిలో 50 గుంటూరు జీజీహెచ్ కు అందించాలని విన్నవించారు. కార్డియాక్ డయాగ్నస్టిక్ సేవల బలోపేతానికి ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీ, ఫ్రాక్షనల్ ఫ్లో రిజర్వ్ పరికరాల అవసరమని తెలిపారు. ట్రామా కేర్ సేవలను వేగవంతం చేయడానికి డెక్కన్ కంపెనీ ఆర్థో ట్రామా బ్లాక్ పరికరాల సేకరణ వేగవంతం చేయాలని కోరారు. ఆస్పత్రిలో అత్యవసర మరమ్మతులు, నిర్వహణ పనుల కోసం ?4.5 కోట్ల నిర్వహణ బడ్జెట్‌ను విడుదల చేయాలని విన్నవించారు. జీజీహెచ్‌లో రోగులకు సేవలందించేందుకు FNO/MNO 120 పోస్టులు అవసరమని, వీటిలో 62 మంది సభ్యులకు ఆమోదం ఫైలు సెక్రటేరియట్ స్థాయిలో పెండింగ్‌లో ఉందని తెలిపారు. మరో అనస్థీషియా యూనిట్ అవసరమని, ప్రతి యూనిట్‌లో 1 ప్రొఫెసర్, 5 అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఈ సౌకర్యాల కల్పన ద్వారా జీజీహెచ్ లో మరింత వైద్య సేవలందించవచ్చని విన్నవించారు. ఎమ్మెల్యే నసీర్ విన్నవించిన అంశాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జీజీహెచ్ కు తగిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్

**● స్మార్ట్ గవర్నమెంట్... స్మార్ట్ ఆలోచన... ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెడుతూ రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయడం మంచి ఆలోచన అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే నగరంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక 13వ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లోని రేషన్ షాపు సమీపంలోని వద్ద లబ్ధిదారులకు ఆ స్మార్ట్ రైస్ కార్డులను ఇంటింటికీ వెళ్లి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది తమ కూటమి ప్రభుత్వానికి వచ్చిన స్మార్ట్ ఆలోచన అని అన్నారు. గతంలో మాదిరిగా పెద్ద పుస్తకాల వలే కాకుండా ఏటిఎం, ఆధార్ కార్డుల తరహాలో రాజముద్రతో పాటు లబ్ధిదారు చిత్రం ఉండే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతోందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ స్మార్ట్ రైస్ కార్డులను రూపొందించడం జరిగిందన్నారు. సదరు కార్డుపై ముద్రించిన క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్ సరుకుల వివరాలు, కేటాయించిన పరిమాణం, రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు తెలుస్తాయన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఎక్కడి వారైనా... ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం నగరంలో వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారని అవన్నీ కూడా ప్రాసెస్ చేయడం జరిగిందన్నారు. అర్హులందరికీ కార్డులు ఇవ్వడం జరుగుతోందన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. వైసీపీ జారీ చేసిన రేషన్ కార్డుల్లో వారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత కడప ఎమ్మెల్యే జగన్ ఫొటోలు ముద్రించారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అటువంటి తప్పులు చేయకుండా కేవలం రాజముద్ర, మరియు లబ్ధిదారుల ఫొటోలను మాత్రమే ముద్రించిందని అన్నారు. కాగా నగరంలో ఉన్న 83,547 కార్డులకు గాను 82,322 స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మిగిలినవి అందుబాటులో లేకపోవడం, వేరే ప్రాంతాలకు వెళ్లడం జరిగిందన్నారు.

# 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో 13 డీఎస్సీలు

**●1,80,208 పోస్టుల భర్తీతో చరిత్ర సృష్టించిన ఘనత ఆయన సొంతం**

**● కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ వెల్లడి**




కాకినాడ (చైతన్యరథం): మెగా డీఎస్సీతో కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలిచిందని టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారీ టీచర్ పోస్టుల భర్తీకి క్రమం తప్పకుండా డీఎస్సీ నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా గత పాలనలో చేపట్టిన నియామకాల గణాంకాలను వెల్లడించారు. డీఎస్సీ నిర్వహించకుండా వైసీపీ 24 కేసులు వేయించినా, వాటిని అధిగమించి నిర్వహించిన ఘనత మంత్రి లోకేష్కు దక్కుతుందన్నారు. చంద్రబాబు హయాంలో దాదాపు 1,80, 208 టీచర్ పోస్టులను భర్తీ చేసామన్నారు. ప్రభుత్వం ఎల్లవేళలా నిరుద్యోగులకు అండగా ఉంటుందని నవీన్ మరోసారి చెప్పారు. డీఎస్సీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యంగ అభ్యర్థులకు వయసు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలబడ్డమే కాకుండా విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాలతో పాటు స్టూడెంట్ టీచర్ నిష్పత్తికి సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యారంగ ముఖచిత్రం మార్పుగలిగేదని నమ్మిన మంత్రి లోకేష్ విద్యార్థుల కల నిజం చేశారన్నారు. చంద్రబాబు సీఎంగా ఉండి ఇప్పటివరకు 13 డిఎస్సీలు నిర్వహించి 1లక్షా 80 వేల 208 పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చి సులభతరం చేసిందన్నారు. చంద్రబాబు మెగా డీఎస్సీ నిర్వహిస్తే సైకో జగన్ దగా డీఎస్సీ నిర్వహించారని నవీన్ విమర్శించారు. ఈ సమావేశంలో తూము కుమార్, అనుకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పట్టుచీరపై మంత్రి సవిత బొమ్మ

ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ బొమ్మను.. పట్టుచీరపై నేసి ఓ చేనేత కార్మికుడు తన అభిమానాన్ని చాటుకున్నాడు. శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లికి చెందిన రవీంద్ర అనే నేతన్న మంత్రి కవితమ్మ మీద ఉన్న అభిమానంతో ఆమె బొమ్మను పట్టుచీరపై నేశాడు. దాదాపు 3 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ధర్మవరం నుంచి ముడి సరుకు తీసుకొచ్చి. పవర్ లూమ్ (మర మగ్గం)పై దాదాపు వారం రోజులుగా చేనేత కార్మికుడు రవీంద్ర మంత్రి సవితమ్మ బొమ్మను పట్టుచీరపై నేశాడు.

చైతన్యరథం

## విద్యారంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతాం

**●16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాం : యార్లగడ్డ**



గన్నవరం (చైతన్యరథం): విద్యారంగంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల ద్వారా దేశంలోనే విద్యారంగాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ డబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయోపరిమితిని సడలించి వారికి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యారంగం ముందుకు వెళుతుందని నమ్మిన మంత్రి లోకేష్ ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఎన్నో సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలకు నూతన వెలుగులు తెస్తున్న లోకేష్ కృషిని కొనియాడారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు తన హయాంలో 13 డిఎస్సీలు నిర్వహించి 1.802 లక్షల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక ఇబ్బందులకు తోడు, ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ 2014-19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం రెండు డీఎస్సీలు నిర్వహించి 18 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన సంగతిని ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అధిక శాతం చంద్రబాబు హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనని యార్లగడ్డ వివరించారు.

రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందంజలో ఉందన్న విషయం గణాంకాలు పరిశీలిస్తే వెల్లడవుతుందన్నారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 14 నెలల కాలంలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయాల్లో 729 నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించినట్లు చెప్పారు. 700 కోయ భారతి టీచర్ పోస్టులు భర్తీ చేయడమే కాకుండా జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 476 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3619 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ సేవలను పునరుద్ధరించినట్లు యార్లగడ్డ తెలిపారు. రాష్ట్రంలోని యువత బాగుపడటం ఇష్టం లేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీను ఆపేందుకు కోర్టుల్లో 24 కేసులు వేయించారని అవన్నీ తట్టుకొని డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసిన ఘనత లోకేష్‌కే దక్కుతుందన్నారు.

## సామాజిక ఐక్యతకు ప్రతీక గణపతి నవరాత్రి వేడుకలు

**●ఈ వినాయక చవితితో అభివృద్ధి విఘ్నాలన్నీ తొలగిపోవాలి: జీవీ**



వినుకొండ (చైతన్యరథం): ఆధ్యాత్మికంగానే కాక సామాజిక ఐక్యతకు ప్రతీకగా గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ శుభ సందర్భంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ.. ప్రజలంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినుకొండ నియోజకవర్గం, పల్నాడుతో పాటు రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసిన చీఫ్ విప్ జీవీ.. రాష్ట్రంలో మొదటిసారిగా వినాయక మండపాలకు ఉచితవిద్యుత్ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, అందుకు చొరవ చూపిన మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విఘ్నాలను అధిగమిస్తూ, సుభిక్షంగా ముందుకు దూసుకుపోవాలన్నదే తన కోరికగా తెలిపారు. బొజ్జ గణపయ్య చల్లని ఆశీస్సుల్లో రాష్ట్రంలోని అన్ని రంగాలు.. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, ఆరోగ్య, క్రీడలు, సాంస్కృతికపరంగా అన్నింటా ముందుకు నడిపిస్తాయన్నారు.

## కర్నూలులో పర్యటించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



కర్నూలు / వేమూరు (చైతన్యరథం): కర్నూలు పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం కర్నూలులోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా మాజీ మంత్రి, పాలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబుతో పాటుగా మంత్రులు మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డి, టీజీ భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు పంచలింగాల నాగరాజు, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోర్ ఏర్పాటు చేయించిన మంత్రి నారా లోకేష్

**● నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆత్మకూరు గ్రామస్తులు**



మంగళగిరి (చైతన్యరథం): ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో ఆత్మకూరు గ్రామంలోని గంగానమ్మ ఆలయంలో బోర్ ఏర్పాటు చేయించారు. ఆలయంలో నీటి సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులను గ్రామస్తులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే రూ.లక్షా 50 వేలతో బోర్ ఏర్పాటు చేయించారు. అలాగే ఇదే గుడిలో ఉత్సవానికి 8 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. దీనితో గ్రామస్తులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ తాగునీటి సమస్యలున్న ప్రాంతాలలో నీటి సమస్యలు తలెత్తకుండా స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు జలధార పేరుతో మినరల్ వాటర్ ప్లాంట్లు, తాగునీటి బోర్లు ఏర్పాటు చేయిస్తూ తాగునీటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటి వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు కొమ్మ సుకుమార్, బూత్ కన్వీనర్ మాన్యం సుబ్బారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శానం మాణిక్యరావు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ తాత కోటయ్య, నీటి సంఘాల నెంబరు మాన్యం ఏడుకొండలు, బూత్ కన్వీనర్ గద్దె రామస్వామి, టిడిపి సీనియర్ నాయకులు గద్దె రాజరాజేశ్వరావు, గ్రామ ఉపాధ్యక్షులు పదమటి దుర్గారావు, వేణుగోపాలస్వామి చైర్మన్ మోతుకూరి రవి కుమార్, వేణుగోపాల్ స్వామి నెంబర్లు మాన్యం సాంబయ్య, కుందే రామాంజనేయులు, శివాలయం టెస్ట్ బోర్డ్ నెంబరు జొన్నకూటి శ్రీనివాసరావు, బిజెపి సీనియర్ నాయకుడు బొమ్ము శంకర్ రెడ్డి, జాలాది నాగేశ్వరావు, తాటిపాముల ఆదిశేషు, గంగానమ్మ తల్లి గుడి పూజారి జొన్నకూటి సాంబశివరావు, పదమటి పుల్లారావు, యార్లగడ్డ సాంబశివరావు, తమ్మిశెట్టి రమణయ్య, బిత్రా మోహన్, ఆకాశం శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వడ్డెరుల నాయకులతో ఎమ్మెల్యే గళ్ళా ఆత్మీయ సమావేశం



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం వడ్డెర నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వడ్డెరుల సంక్షేమం కోసం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే గళ్ళా స్పష్టంగా వివరించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... "ప్రతి వడ్డెర కుటుంబం ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలు పొందేలా ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోంది. వడ్డెరుల సంక్షేమం, అభివృద్ధిని ప్రతి దశలో ముందుగా ఉంచడం తెలుగుదేశం పార్టీ ధ్యేయం. వడ్డెరుల అభ్యున్నతే పార్టీ అభివృద్ధి భావజాలానికి ప్రతీక" అని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వడ్డెరుల కోసం గృహాలు, విద్యా వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేసింది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి వడ్డెరుల సమాజాన్ని సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్‌రావు, చంద్రగిరిబాబు, చెంబేటి మణికుమారీ, బత్తుల జాన్ సైదా, ఓర్స్ శ్రీను, బుజ్జి మేస్త్రి, పల్లెపు శివ మరియు పార్టీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు జగన్‌కు లేవు

**●అతనకు తెలిసింది దురాలోచనలు.. విధ్వంసం.. విషప్రచారమే : ప్రత్తిపాటి**



రాజమహేంద్రవరం /చిలకలూరిపేట (చైతన్యరథం): రాజకీయ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు జగన్‌లో ఏమాత్రం లేవని, ఆయనకు తెలిసింది దురాలోచనలు, విధ్వంసం, విషప్రచారమేనని ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. మంగళవారం రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ... రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సహా... అనుబంధ సంఘాలు, ఇతర కీలక పదవుల భర్తీపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకోవడం జరిగిందన్నారు. పార్టీ అధినాయకత్వం నియమించిన త్రిసభ్య కమిటీలో సభ్యులైన మంత్రి కొలుసు పార్థసారథి, సీనియర్ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, తాను నేడు స్థానిక పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులతో కీలక సమావేశం నిర్వహించామని, వినాయక చవితి తర్వాత పార్టీ అధిష్ఠానం తన నిర్ణయాలు వెలువరిస్తుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. 17 అనుబంధ సంఘాలు, 54 కులసంఘాలకు నూతననియామకాలు ఉంటాయన్నారు. పార్టీకోసం కష్టపడినవారికి న్యాయం చేస్తూ, పదవులకు వన్నెతెచ్చేవారిని, పార్టీ గౌరవం పెంచి, ప్రజలతో సేవాభావంతో వ్యవహరించి పార్టీ ప్రతిష్ఠ పెంచేవారికే పదవుల్లో తగిన ప్రాధాన్యత ఉంటుందని ప్రత్తిపాటి తెలిపారు.

**ప్రభుత్వపథకాలపై ప్రజల్లో దురభిప్రాయం కలిగించాలన్నదే జగన్ ఆలోచన**

జగన్ అధికారంలోకి వస్తూనే ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించే ప్రజావేదికను కూల్చేసి, విధ్వంసపాలనకు శ్రీకారం చుట్టాడు. తన అనాలోచిత విధానాలతో రాష్ట్రాన్ని కోలుకోలేనివిధంగా దెబ్బతీశాడు. ఇప్పుడేమో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై దుష్ప్రచారం చేస్తూ, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో దురభిప్రాయం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన వారిలో ఏ మాజీ ముఖ్యమంత్రి ప్రవర్తించని విధంగా జగన్ తీరు ఉందన్నారు. దురాలోచనలతో, విధ్వంసం, విషప్రచారం చేయాలనుకునే మాజీ ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో ఉండరని, ఆయన ఆలోచనలన్నీ ప్రజావ్యతిరేకంగానే ఉంటాయని ప్రత్తిపాటి తెలిపారు. ఒక రాజకీయ నాయకుడికి, రాజకీయ పార్టీని నడిపించే వ్యక్తికి ఉండాల్సిన ఒక్క లక్షణం కూడా జగన్‌కు లేదని మాజీమంత్రి తేల్చిచెప్పారు. మోదీ, పవన్ కల్యాణ్‌లు చంద్రబాబుకు అండగా ఉండి రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తుంటే, జగన్.. వైసీపీ నేతలు నష్టం చేయడంపై ఆలోచిస్తున్నారు. చంద్రబాబు తనకున్న విశ్వసనీయత.. అనుభవం.. దూరదృష్టి... పట్టుదలతో కేంద్రప్రభుత్వం, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహాయసహకారాలతో సూపర్ -6ను విజయవంతంగా అమలుచేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మోదీ, పవన్ కల్యాణ్‌లు రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తుంటే, ఈ రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి, వైసీపీనేతలు రాష్ట్రానికి, ప్రజలకు ఎలా నష్టం చేయాలా అని ఆలోచిస్తున్నారని, వారు ఇప్పటికైనా పిచ్చిమాటలు, విషప్రచారం కట్టిపెట్టి తమ పద్ధతి మార్చుకుంటే మంచిదని ప్రత్తిపాటి హితవుపలికారు. కూటమి ప్రభుత్వంలో అవినీతికి స్థానం లేదని, అధికారులు.. ప్రజాప్రతినిధుల పనితీరును ముఖ్యమంత్రి ఎప్పుడూ గమనిస్తూనే ఉంటారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డుతో అక్రమాలకు చెక్ : మంత్రి పి.నారాయణ

**●ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం... నెల్లూరులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ**



నెల్లూరు (చైతన్యరథం): ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 48వ డివిజన్ పొర్లుకట్ట వద్ద మంత్రి నారాయణ మంగళవారం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.. ముందుగా డివిజన్లకు విచ్చేసిన మంత్రి నారాయణకు టీడీపీ శ్రేణులతో పాటు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా చంద్రబాబునాయుడు పాలన సాగుతోందన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు ఇచ్చే నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 28 వార్డులలో, 69 రేషన్ షాపుల ద్వారా ప్రజలకు బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశముల ప్రకారం ఆగష్టు నెల 25వ తేది నుండి పాత రేషను కార్డులు స్థానంలోనే స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. సెప్టెంబర్ 1 వ తారీఖు తరువాత రేషన్ షాపుల వద్ద పంపిణీ చేస్తామని చెప్పారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 63 వేల 419 కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు.

# ప్రభుత్వ అనుమతులతోనే క్వారీ నడుపుతున్నా : ఎమ్మెల్యే దగుమాటి

**●పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న రామిరెడ్డి పలు అక్రమాలకు పాల్పడ్డాడు**



నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని బ్లూ మెటల్ క్వారీని నడుపుతున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరులోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 2007లోనే ప్రభుత్వ అనుమతులతో నేను క్వారీ ఏర్పాటు చేశాను. ఎన్నో ప్రభుత్వాలు మారినా ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. కానీ 2023లో నేను టీడీపీ అభ్యర్థిని అవుతానని తెలిసిన రోజునే, ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్వారీపై దాడులు జరిగాయి. చట్టవిరుద్ధంగా 143 కోట్లు పెనాల్టీ విధించారు. నేను హైకోర్టు తలుపులు తట్టగానే ప్రభుత్వం తలదించుకుందని, క్లీన్ చిట్ ఇచ్చింది కూడా వైసీపీ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా విమర్శలు చేయకుండా, వ్యక్తిగత స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి గత కొన్ని రోజులుగా కావలిలో అవాస్తవ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతాప్ కుమార్‌రెడ్డి ప్రజాసేవకంటే వ్యాపారాలకు, వ్యక్తిగత లాభాలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఆయన కళ్యాణమండపం, ఇల్లు, ఇంజనీరింగ్ కాలేజీ, స్కూలు అన్నీ ఆక్రమణలతో నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నారన్నారు. డ్రోన్‌ల సహాయంతో క్వారీలో నా ఆచూకీ కనిపెట్టాలని చూశారని, రౌడీషీటర్లతో నిరంతరం బెంగళూరు నుండి మాజీ ఎమ్మెల్యే పర్యవేక్షిస్తూ ఉన్నాడని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ప్రతాప్‌రెడ్డి కావలిని గంజాయికి కేంద్రంగా మార్చారని, తన అనుచరులు చందు, చైతన్య, ప్రసన్నల ద్వారా గంజాయిని అమ్మించారని తెలిపారు. 83 రోజులు జైల్లో ఉన్న కాకాని కావలికి వచ్చి ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. కాకాణి నిజాయితీగల నాయకుడివైతే ముందుగా రామిరెడ్డి భూములు, కళాశాలలు, ఆక్రమణలను ప్రజల ముందుంచాలని, ఆ తర్వాత నా క్వారీకి రావాలని, నేను రికార్డులు చూపించడానికి సిద్ధంగా ఉన్నానని, నేను తప్పు చేస్తే ప్రజల కాళ్లకు తలవంచి క్షమాపణలు అడుగుతానని అన్నారు. మీరు చేసిన అక్రమాల జాబితా కావలి ప్రజలందరికీ తెలుసునని, కావలిలో శాంతిని భంగం చేసే హక్కు ఎవరికీ లేదని హెచ్చరించారు. కావలిలో 70 కోట్ల మనీ స్కామ్ జరిగిందని, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి దీనితో సంబంధముందన్నారు. మూడు కోట్ల రూపాయల ఎన్నికల నిధులు సుభాని నుండి మాజీ ఎమ్మెల్యే తీసుకోవడం జరిగిందన్నారు. సుభాని బ్యాంక్ అకౌంట్లు, ఆస్తులు సీజ్ చేయడం జరిగిందని, త్వరలోనే అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కావలి ప్రజల అభ్యున్నతి కోసం నేను త్రికరణ శుద్ధిగా శ్రమిస్తున్నానని, ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

# కుందేరు వాగు వాస్తవ భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయండి

**● అధికారులకు ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య సూచన**



చీరాల (చైతన్యరథం): జిల్లాలో సహజసిద్ధంగా ఏర్పడి వేటపాలెం ప్రాంతాల అనుసంధానంగా ప్రవహిస్తున్న కుందేరు వాగు ఆధునీకరణపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య తెలిపారు. చీరాల పట్టణంలోని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు అధ్యక్షతన కుందేరు ఆధునికీకరణ, వాస్తవ భౌగోళిక పరిస్థితులపై ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కుందేరు వాస్తవ స్థితిగతులపై అధికారులతో ఎమ్మెల్యే కొండయ్య సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలోనే కుందేరు భౌగోళిక స్థితిగతులపై నివేదిక సిద్ధం చేయాలని అధికారులను అయన ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ... సహజ సిద్ధంగా ఏర్పడిన కుస్రు కాలువ, ఒక్కనొక సమయంలో నియెజకవర్గ ప్రజలతో పాటుగా జిల్లాలోని అనేక ప్రాంతాల ప్రజలకు రైతులకు ఎంతో ఉపయెగకరంగా వుండేదన్నారు. కాలక్రమేపి అనేక ప్రాంతాలలో కుందేరును అసంబద్ధంగా పూడ్చివేయడం, ఆక్రమణలు చేయడం, వ్యర్ధాలు వేయడం వంటి అనేక కారణాల వల్లనా కుందేరు తన సహజసిద్ధమైన ఔనత్యాన్ని, ఉనికి కోల్పోయిందన్నారు. ఫలితంగా మురికి కూపంగా మారిపోయిందన్నారు. గతంలో అనేక వరదలు, భారీ వర్షాల నుంచి మన ప్రాంత ప్రజలను కాపాడిన చరిత్ర కుందేరుకుందన్నారు. నాటి పరిస్థితులకు భిన్నంగా నేడు కుందేరు వాగుందన్నారు. ఈ క్రమంలోనే కుందేరు కాలువను తిరిగి ప్రజాప్రయెజనార్థం తీర్చిదిద్దాలనే ఉదేశ్యంతో ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో కుందేరు అంశంపై చర్చించామన్నారు. ఈనేపథ్యంలోనే అధికారులతో మొదటిగా సమీక్ష నిర్వహించామని, సమావేశంలో అధికారులకు నియెజకవర్గంలోని కుందేరు వాగు వాస్తవ పరిస్థితులు, నేటి భౌగోళిక హద్దులు, ఆక్రమణలు, ఆధునికీకరణకు చేపట్టాల్సిన అంశాలతో ఓ నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించామన్నారు.

# దర్శిని అభివృద్ధి పదంలో నడిపిస్తా

**● దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి (చైతన్యరథం): స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకం సూపర్ సక్సెస్ అయిందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహ ఆవరణలో జరిగిన కృతజ్ఞతా సదస్సులో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుచ తప్పకుండా అమలు చేయటంతో అన్నివర్గాల ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత గ్యాస్, తల్లికి వందనం, స్త్రీశక్తి పథకం అమలు చేయటంతో మహిళల్లో ఆనందం వ్యక్తమవుతుంద న్నారు. ఉచిత బస్సు పథకం ప్రారంభంనుంచి మహిళ ల ప్రయాణాల సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు. పథకం అమల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముం దుజాగ్రత్తగా అదనపు బస్సులు సమకూరుస్తున్నారని చెప్పారు. పనుల కోసం మహిళలు రాష్ట్రవ్యాప్తంగా బస్సుల్లో సంచరిస్తూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వంకు కృతజ్ఞత తెలియజేస్తూ మహిళల ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహిం చటం సంతోషంగా ఉందన్నారు. మహిళల అభ్యున్నతికి ఆహర్నిశలు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు, కూట మి ప్రభుత్వంకు మహిళలు అండగా నిలవాలని కోరా రు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపా రావు, టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడి యాల లలిత్‌సాగర్, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసే వారికే పదవులు



యర్రగొండపాలెం (చైతన్యరథం): పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం మండల విస్తృత సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ అనుబంధ కమిటీల ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన కార్యకర్తలేనని రాబోయే రోజుల్లో వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చే నిధులను కుటుంబానికి సక్రమంగా ఉపయోగించుకోండి

**●సీఎం రిలీఫ్ ఆర్థిక సహాయ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి (చైతన్యరథం): ప్రభుత్వం మంజూరువేసిన ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి ఉపయోగపడే విధంగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన అంజినమ్మ ,వెంకటశివారెడ్డి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 1,31,752 ల ఆర్థిక సహాయాన్ని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తూ ఆ కుటుంబం ఆర్థికంగా ఎదగడానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 150 మందికి పైగా సుమారు రూ. 2 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పేదలకు అందజేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరూ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లబ్ధిదారులకు సూచించారు.

**ప్రకృతిహితంగా చవితి వేడుకలు**

వినాయక చవితి పండుగ సందర్భంగా ఊరు వాడ పచ్చని పందులతో ఆది పూజ్యున్ని ప్రతిష్టించుకుని బుధవారం పండుగ జరుపుకునే ప్రతి ఒక్కరికి ఆ వినాయకుడు విఘ్నాలను తొలగించి అందరి జీవితాల్లో విఘ్నాలను హరింపజేసి ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యంతో నింపాలని దేవుని కోరుకుంటున్నట్లు పల్లె సిధూరరెడ్డి ఆకాంక్షించారు. మట్టి వినయకుడిని పూజించాలని ఆమె కోరారు.



# టీడీపీ సభ్యత్వం అంటే కుటుంబానికే రక్షణ కవచం : ఎమ్మెల్యే సునీత

**●ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను ఆదుకునే పార్టీ టీడీపీ**



రాప్తాడు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సభ్యత్వం అంటే ఒక కుటుంబానికి రక్షణ కవచం లాంటిదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇటీవల వివిధ కారణాలతో ప్రమాదవశాత్తు మరణించిన ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత ఆర్థిక సాయం అందించారు. ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాకు చెందిన అరుణ, అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆకుతోటపల్లికి చెందిన పూజారి వంశీకృష్ణ, కనగానపల్లి మండలం దాదులూరుకు చెందిన గోనుగుంట్ల సుబ్బమ్మ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా ఉండేవారు. ఇటీవల వారు వివిధ ప్రమాదాలలో మరణించారు. వారికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో ఐదు లక్షల ప్రమాద బీమా వర్తించే అవకాశం ఉందని స్థానిక టీడీపీ నాయకులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే పార్టీ కార్యాలయానికి ఈ అంశాన్ని తెలియజేశారు. ఒక కుటుంబానికి 5 లక్షల బీమా మంజూరు అయినట్లు పార్టీ నుంచి మంజూరు పత్రాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఈ మూడు కుటుంబాల వారికి బీమాకు సంబంధించిన పత్రాలు అందజేశారు. మొత్తం 15 లక్షల రూపాయలు ఈ మూడు కుటుంబాలకు వచ్చినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. కార్యకర్తల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహణ

**●నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే అమర్**



పలమనేరు (చైతన్యరథం): యువతకు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక ప్రతి ఏటా మెగా డీఎస్సీని నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్యారంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతామని అన్నారు. దీంతో ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ మరియు దివ్యాంగ అభ్యర్థులకు వయసు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలబడ్డామన్నారు. యువత బాగుపడటం ఇష్టం లేని జగన్మోహన్‌రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించారని వాటన్నిటిని అధిగమించి మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులు తెస్తున్నారని నారా లోకేష్‌ను కొనియాడారు. చంద్రబాబు తన 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో దాదాపు 13 డీఎస్సీలు నిర్వహించి లక్ష ఎనభై వేలకు పైగా పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులలో అధిక శాతం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనన్నారు.

# కుప్పానికి జగన్ చీప్ లిక్కర్ తీసుకొస్తే... చంద్రబాబు కృష్ణా జలాలు తీసుకొచ్చారు

**● ఎద్దేవా చేసిన టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**



చిత్తూరు (చైతన్యరథం): కుప్పానికి జగన్ చీప్ లిక్కర్ తీసుకొస్తే... చంద్రబాబు నాయుడు కృష్ణా జలాలు తీసుకొచ్చారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. రాయలసీమ ముద్దుబిడ్డ నారా చంద్రబాబునాయుడు కుప్పం ప్రజలకి హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాన్ని తీసుకొచ్చి దాదాపు 6 లక్షల ఎకరాలకి సాగునీరు అందించడానికి ఆగస్టు 30వ తేదీన జలహారతి చేపట్టనున్నారని... ఇది రాయలసీమ రైతాంగానికి ఒక పెద్ద వరమని అన్నారు. కృష్ణా జలాల్ని పరుగులు పెట్టించి, మల్యాల నుండి నుండి హంద్రీనీవా కాలువ ద్వారా 40 రోజుల్లో కుప్పానికి నీరు అందించారని, ఇది రాయలసీమ ప్రజల కల అని అన్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ట్యాంకర్ల ద్వారా నీళ్లు తోలి, పుప్పానికి కృష్ణ నేరాలు జలాలు తీసుకొచ్చామని బిల్డప్పులు కొట్టి, సెట్టింగ్లు వేసి గేట్లు తీసి సాయంత్రానికి కాలువలో నీళ్లు ఎండిపోయిందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి కాంట్రాక్టర్లకి దోచి పెట్టారని సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు : మంత్రి డోలా బాల

**●పార్టీ కమిటీల్లో యువత, మహిళలకు పెద్దపీట**

**●వచ్చే నెల 6న అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేయాలి**



అనంతపురం (చైతన్యరథం): పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. అనంతపురంలో టీడీపీ పార్లమెంటరీ సమావేశంలో ఎన్నికల త్రిసభ్య కమిటీ సభ్యులు మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి, అనంతపురం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి డోలా బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు, పార్టీ కమిటీల్లో యువత, మహిళలకు జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేశ్ పెద్దపీట వేస్తున్నారు. పార్టీలో ఎంత పెద్ద నాయకులైనా కే.ఎస్.ఎస్ సభ్యుడిగా ఉండాలి. పార్టీలో పదవులు ఆశించడం తప్పు కాదు, పదవి ఎవరికిచ్చినా అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా యువనేత లోకేష్ అండగా ఉంటున్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా కార్యకర్తల సంక్షేమం కోసం లోకేష్ భీమా తీసుకొచ్చారు. చనిపోయిన కార్యకర్తల పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో, అనంతపురం జిల్లాలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యం. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయి. వచ్చే నెల 6న అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు.

# నిరుపేదలకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందించాలి

**●బనగానపల్లెలో ఇళ్ల పట్టాల పంపిణీ అంశం కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



బనగానపల్లె (చైతన్యరథం): నియోజకవర్గంలో నిరుపేదలకు ఇళ్ల పట్టాల అంశాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా దృష్టికి రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీసుకొచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ రాజకమారి గణియా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్లు లేని నిరుపేద ప్రజలకు శాశ్వత ఇళ్లపట్టాలు అందించాల్సిన ఆవశ్యకతను కలెక్టర్ రాజకుమారి గణియా దృష్టికి మంత్రి తీసుకురావడం జరిగింది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేడు బనగానపల్లె నియోజకవర్గంలోని స్థానిక ప్రజలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సాధ్యమైనంత వేగంగా చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ అంశంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రాజకుమారి గణియా, త్వరలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి తగిన చర్యలు చేపడతామని మంత్రికి హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాను కలిసిన మంత్రి జిల్లాలో నెలకొన్న లాండ్ అర్డర్ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

# పార్టీ పదువులపై పార్టీ అధిష్టానమే తుది నిర్ణయం

నంద్యాల (చైతన్యరథం): జిల్లాలోని పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాలు కమిటీ, ఎంపిక క్రమంలో పరిశీలకు త్రిసభ్య కమిటీ ముందు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వెల్లడించాలని జిల్లా టీడీపీ నేతలు పిలుపు నిచ్చారు. నంద్యాల జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీల ఎంపికలో భాగంగా.. రాష్ట్ర పార్టీ పరిశీలకులుగా మంగళవారం నంద్యాల జిల్లాకు విచ్చేసిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఆర్టీసీ కడప జోన్ ఛైర్మన్ పూలా నాగారాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో త్రిసభ్య కమిటీ సభ్యులు, మంత్రి ఎన్.ఎండీ ఫరూఖ్, ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, తదితర నాయకులు పాల్గొన్నారు. ఆశావహులు సైతం తమకు ఆసక్తి గల పార్టీ పదవులపై త్రిసభ్య సభ్య కమిటీ ముందు తెలియజేయాలని... అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని పార్టీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు.

# పారదర్శకంగా మెగా డీఎస్సీ : ఎమ్మెల్యే మురళీమోహన్

**●1994 నుండి 2025 వరకూ 1,96,619 పోస్టులు భర్తీ చేసి టీడీపీ రికార్డు**

**●ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని మోసగాడు జగన్**



పూతలపట్టు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీ ప్రకారం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించిందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు. మంగళవారం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని పూతలపట్టు శాసనసభ్యులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో "పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ... ప్రతి ఏడాది మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్యారంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెట్టే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సులో మినహాయింపులు ఇచ్చి వారికి ప్రభుత్వం అండగా నిలిచిందని గుర్తు చేశారు. యువతకు ఉపాధి రాకుండా చూడాలనే ఉద్దేశ్యంతో జగన్ రెడ్డి 24 కేసులు వేసినా వాటిని తట్టుకుని మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తిచేయించిన ఘనత నారా లోకేష్‌దేనని పేర్కొన్నారు. విద్యారంగంలో నాణ్యతకు కావలసిన మౌలిక వసతులు, స్టూడెంట్-టీచర్ రేషియో కల్పించేందుకు లోకేష్ నాయకత్వంలో అనేక సంస్కరణలు అమలవుతున్నాయని తెలిపారు. గత 14 నెలలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేలా సమర్థవంతమైన మార్పులు తెచ్చామని ఆయన వివరించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రెండు డీఎస్సీల ద్వారా 18,000 పైగా పోస్టులు భర్తీ చేసిందని, అలాగే చంద్రబాబు హయాంలో దాదాపు 13 డీఎస్సీల ద్వారా 1.80 లక్షల పైగా టీచర్ పోస్టులు భర్తీ చేసిన చరిత్రాత్మక ఘనత ఉందని గుర్తు చేశారు. కానీ జగన్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలపాటు ఒక డీఎస్సీ కూడా ఇవ్వకుండా యువతను దారుణంగా మోసం చేసిందని ఆయన మండిపడ్డారు.

## గవర్నర్ అధికారాలపై..

# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈనేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్,న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.



# గాంధీ కుటుంబమే దైవం..

- కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా.. కాంగ్రెస్ వ్యక్తిగానే మరణిస్తా



బెంగళూరు: అసెంబ్లీలో ఒక చర్చ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రార్థనా గీతాన్ని ఆలపించడం చర్చనీయాంశం కావడంతో కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాజాగా స్పందించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రార్థనా గీతం ఆలాపనపై కాంగ్రెస్ నేతలు, విపక్ష 'ఇండియా' కూటమి పార్టీల మనోభావాలను గాయపరిచి ఉంటే తాను క్షమాపణ చెప్పడానికి సిద్ధమని అన్నారు. మంగళవారం నాడిక్కడ మీడియాతో డీకే శివకుమార్ మాట్లాడుతూ బీజేపీని విమర్శించేందుకు తాను ఆ పాట పాడానని వివరణ ఇచ్చారు. అయితే కొందరు రాజకీయ ప్రయోజనాలతో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారని చెప్పారు. ఎవరి మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశం తనకు లేదని అన్నారు. అలా ఎవరైనా అనుకుంటే క్షమాపణలు చెబుతానని చెప్పారు. 'నేను తప్పు చేశానని అనుకోవడం లేదు. తప్పు చేశానని ఎవరైనా అనుకుంటే ఇప్పటికీ క్షమాపణ చెప్పేందుకు నేను సిద్ధమే' అని అన్నారు. గాంధీ కుటుంబం, కాంగ్రెస్‌పై తనకు తిరుగులేని నిబద్ధత ఉందని, తన నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేరని డీకే స్పష్టం చేశారు. 'గాంధీ కుటుంబం నాకు దైవం. కాంగ్రెస్ వ్యక్తిగానే పుట్టాను. కాంగ్రెస్ వ్యక్తిగానే మరణిస్తాను' అని చెప్పారు. పార్టీలకు అతీతంగా తనకు ఎందరో మిత్రులు, అనుచరులు ఉన్నారని, అందరి మనోభావాలను గౌరవిస్తానని తెలిపారు. తాను ఎవరికన్నా పెద్ద కాదని, కష్ట సమయంలో ఎవరున్నా వారికి అండగా నిలబడేందుకు తాను జీవితాంతం కట్టుబడి ఉంటానని చెప్పారు.

### అసలేం జరిగింది?

చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటపై ఆగస్టు 21న అసెంబ్లీలో జరిగిన చర్చలో డీకే పాల్గొంటూ, ఆర్‌ఎస్‌ఎస్ ప్రార్థనా గీతం 'నమస్తే సదా వత్సలే మాతృభుమే'లోని రెండు లైన్స్ ఆలపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సంభవించిన తొక్కిసలాట ఘటన వివరాలు తనవద్ద ఉన్నాయని చెబుతూ... ఆర్‌ఎస్‌ఎస్ ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. దీనిపై బీజేపీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ సీనియర్ నేత బీకే హరిప్రసాద్ దీనిపై స్పందించారు. ఉప ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రార్థనా గీతం ఆలపించి ఉంటే.. ఈ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్‌తో సహా అందరికీ చెందినది కాబట్టి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఆయన గీతం ఆలపించి ఉంటే ఆయన క్షమాపణ చెప్పాల్సి ఉంటుందని అన్నారు.

## బీహార్ ఓట్ల చోరీ విమర్శలు..

# ప్రజాభిప్రాయం కోరనున్న ఎన్నికల కమిషన్

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కారు ఎన్నికల సంఘంతో కుమ్మక్కై బిహార్ ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తాము చేపట్టిన బీహార్ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన వివిధ అంశా లపై తమ అభిప్రాయం తెలపాలని రాష్ట్ర ప్రజలను కోరేందుకు పోల్ ప్యానల్ ఐదు ప్రశ్నలను సిద్ధం చేసినట్లు సం బంధిత వర్గాలు పేర్కొన్నాయి.

### ప్యానల్ ఐదు ప్రశ్నలు

- ఓటర్ల జాబితాలను సవరించి, విస్తృతంగా పరిశీలించాలా?
- చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలా?
- రెండు ప్రాంతాల్లో నమోదైన ఓటర్ల పేర్లను ఒకదగ్గరి నుంచి తొలగించాలా?
- ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన ఓటర్లను జాబితా నుంచి మినహాయించాలా?
- విదేశీయులు, ఇతర రాష్ట్రాల ప్రజల ఓటు హక్కును తిరస్కరించాలా?

ఈ ప్రశ్నల ఆధారంగా బిహార్ వ్యాప్తంగా సర్వే చేసి ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడా నికి ఎన్నికల కమిషన్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణలపై తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

### విపక్షాల ఆరోపణలతోనే..

బీహార్ ఓటరు జాబితా నుంచి దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించామని పేర్కొంటూ ఈసీ ఇటీవల ముసాయిదా విడుదల చేసింది. ఓట ర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. గుజరాత్ వ్యక్తులు బిహార్ ఓటర్లుగా మారుతున్నారని, ప్రాణాలతో ఉన్న వారిని చనిపోయినట్లుగా పేర్కొంటూ వారిని జాబితా నుంచి తొలగిస్తున్నారని పేర్కొన్నాయి.




తొల గించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశాయి. వీటిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను వెల్ల డించాలని ఈసీకి సూచించింది.



## కొండచరియలు విరిగిపడి

# ఐదుగురు మృతి

### వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

జమ్మూ: శ్రీవైష్ణోదేవి మందిరానికి వెళ్లే మార్గంలో మంగళవారంనాడు విషాద ఘటన చోటుచేసుకుంది. అర్ధ్‌కువారి వద్ద ఇందప్రస్థ భోజనాలయ సమీపంలో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మరణించగా, మరో 14 మంది గాయపడ్డారు. రెండు మృతదేహాలను స్వాధీనం చేసుకుని కాత్రా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన పలువురిని వైద్యచికిత్స అందిస్తున్నారు. శ్రీ మాతా వైష్ణోదేవి ఆలయ బోర్డు సమన్వయంతో ఎమర్జెన్సీ రెస్క్యూ టీమ్‌లు తక్షణ సహాయక చర్యలు చేపట్టాయి.

### యాత్ర తాత్కాలికంగా నిలిపివేత

సోమవారం రాత్రి భారీ వర్షాలు కురియడంతో ఆలయ బోర్డు ముందుజాగ్రత్త చర్యగా వైష్ణోదేవి యాత్రను తాత్కాలికంగా నిలిపివేసింది. భక్తులు ఎలాంటి వదంతులు నమ్మవద్దని, ఆలయ బోర్డు అధికారిక సమాచారానికి అనుగుణంగా వ్యవహరించాలని అధికార యంత్రాగం ప్రజలను కోరింది. కాగా, భారత వాతావరణ శాఖ జమ్మూకశ్మీర్‌లోని పలు ఏరియాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ ప్రాంతంలోని పలు నదులు ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తుండటంతో మరిన్ని చోట్ల కొండచరియలు విరిగిపడొచ్చని, మెరుపువరదలు సంభవించవచ్చని అప్రమత్తం చేసింది. పలువురు మృతిచెందినట్టు, మరికొందరు గాయపడినట్టు సమాచారం అందుతున్నప్పటికీ అధికారికంగా ఇంకా అధికారులు ధ్రువీకరించలేదు. వరద ముంపు ప్రాంతాల్లో గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రెండు ప్రాంతా ల్లో క్లౌడ్ బరస్ట్‌ల కారణంగా నేషనల్ హైవే-244 కొట్టుకుపోయినట్టు దోడ డీసీ హర్విందర్ సింగ్ తెలిపారు. మెరుపు వరదలకు గాంధోహ్‌లో ఇద్దరు, థాత్రి సబ్‌డివిజన్‌లో ఒకరు చనిపోయినట్టు తెలిపారు. 15కు పైగా ఇళ్లు, పలు గోశాలలు, ఒక ప్రైవేటు ఆరోగ్య కేంద్రం దెబ్బతిన్నాయి. మూడు పాదచారుల వంతెనలు కొట్టుకు పోయాయి.

## బియాస్ ఉగ్రరూపం..

# కొట్టుకుపోయిన హైవే



మనాలి: హిమాచల్ ప్రదేశ్‌లో ఎడతెగని వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. మనాలిలో బియాస్ నది పొంగి ప్రవహిస్తుండటంతో వరద నీరు ఉగ్రరూపం దాల్చింది. పలు దుకా ణాలు, ఇళ్లు కొట్టుకుపోగా, భవంతులు కుప్పకూలాయి. హైవేలు కోతకు గురయ్యాయి. పలు నివాస ప్రాంతాలు వరదనీటిలో చిక్కుకున్నాయి. బియాస్ నది పొంగిపొర్లుతుండటంతో మనాలిలోని ఒక బహుళ అంతస్తుల హొటల్, నాలుగు దుకాణాలు కొట్టుకుపోయాయి. మనాలి-లెహ్ హైవే పలు చోట్ల దిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్ల కనెక్టివిటీ, విద్యుత్ లేకపోవడంతో వందలాది మంది ప్రజలు పలు ప్రాంతాల్లో ఎక్కడికక్కడే నిలిచిపోయారు. బహంగ్‌లోని రెండంతస్తుల భవనం వరదనీటిలో కొట్టుకుపోగా, రెండు రెస్టారెంట్లు, రెండు దుకాణాలు కుప్పకూలాయి. పలు ప్రాంతాల్లో భారీగా ఆస్తినష్టం జరిగింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. లోడింగ్‌తో ఉన్న హెవీ-డ్యూటీ ట్రక్ వరదనీటిలో కొట్టుకుపోయింది. ఇంతవరకూ వాహనం జాడ కనిపించలేదని చెబుతున్నారు. కులు-మనాలి మధ్య హైవే స్ట్రెచ్‌లు కొట్టుకుపోవడంతో లెహ్-మనాలి హైవేలో రాకపోకలను నిలిపివేశారు. బియాస్ నదిలో నీటిమట్టం ఆకస్మికంగా పెరగడంతో పత్లికుహాల్‌లోని పలు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరింది. ఒక ఫ్యాక్టరీలోని వస్తువులన్నీ కొట్టుకుపోయాయి.

# నేను ఆ కార్డ్స్ ఆడితే చైనాకు వినాశనమే

వాషింగ్టన్: చైనాతో వాణిజ్య యుద్ధం గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజింగ్ తాము గొప్ప సంబంధాలు కొనసాగించాలనుకుంటున్నట్లు తెలిపారు. అయితే చైనా కంటే తమ ఆధిపత్యమే ఎక్కువన్నారు. ఈ విషయంలో పోటీ కొస్తే బీజింగ్‌కు వినాశనం తప్పదని ట్రంప్ పరోక్షంగా హెచ్చరించారు. "ఈ ఏడాది చివర్లో లేదా ఆ తర్వాత కొంత కాలానికి నేను చైనా పర్యటనకు వెళ్తా. ఇరు దేశాల మధ్య అద్భుత సంబంధాలు ఉండబోతున్నాయి. అయితే ప్రస్తుతం కొన సాగుతున్న వాణిజ్య విభేదాల్లో బీజింగ్ కంటే వాషింగ్టన్ బలంగా ఉంది. వాళ్ల (చైనాను ఉద్దేశిస్తూ) వద్ద కొన్ని కార్డులు ఉన్నాయి. మా వద్ద అంతకంటే అద్భుతమైన కార్డులు ఉన్నాయి. కానీ, వాటితో నేను ఆడాలనుకోవట్లేదు. ఒకవేళ ఆడితే చైనా నాశనం అవుతుంది. అందుకే ప్రస్తుతానికి ఆ కార్డులు నేను ఆడను" అని ట్రంప్ వెల్లడించారు. ఆటోమొబైల్,



రక్షణ రంగానికి అవసరమైన మ్యాగ్నెట్స్ సరఫరాను చైనా కొనసాగించాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు స్పష్టం చేశారు. "ఆ మ్యాగ్నెట్స్ మాకు ఇవ్వాల్సిందే. లేదంటే వారిపై 200 శాతం టారిఫ్‌లు విధిస్తాం. దానివల్ల మాకు ఎలాంటి సమస్యా రాదు" అని ట్రంప్ హెచ్చరించారు.

### కిమ్‌తో భేటీ అవుతా..

మరోవైపు, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మ్యూంగ్ మాట్లాడుతూ "కొరియా ద్వీపకల్పంలో మీరు (ట్రంప్) శాంతిని పునరుద్ధరించగలరని విశ్వసిస్తున్నా. అప్పుడు ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోన్ ఉన్‌తో మీరు భేటీ అవ్వొచ్చు" అని అన్నారు. దీనికి ట్రంప్ బదులిస్తూ.. కిమ్తో భేటీకి తాను కూడా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాదిలోనే ఆ సమావేశం జరుగుతుందని ఆకాంక్షించారు. అందరి కంటే కిమ్ గురించి తనకే ఎక్కువ తెలుసని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. గతంలో ఉత్తరకొరియా అధినేతతో ట్రంప్ మూడు సార్లు భేటీ అయిన సంగతి తెలిసిందే.

▢ ట్రంప్ హెచ్చరిక

# నేటి అర్ధరాత్రి నుంచే భారత్‌పై సుంకాలు

### బహిరంగ నోటీసు జారీ చేసిన అమెరికా

భారత్‌పై సుంకాల గురించి అమెరికా తాజాగా కీలక ప్రకటన చేసింది. భారత ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన సుంకాలు స్థానిక కాలమానం ప్రకారం ఆగస్టు 27 అర్ధరాత్రి 12.01 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఈ మేరకు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ పబ్లిక్ నోటీసు విడుదల చేసింది. సుంకాల పెంపుపై ఆగస్టు 6న జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ నెం.14329ను పేర్కొంది. నాటి ఆదేశాల్లో ట్రంప్.. రష్యాతో అమెరికాకు ఉన్న ముప్పు గురించి పేర్కొన్నారు. ఈ ముప్పును తట్టుకునే విధానంలో భాగంగా భారత్ పై సుంకాల గురించి ప్రస్తావించారు. ఆ ఆదేశాల్లో పేర్కొన్న పలు భారతీయ ఉత్పత్తులపై సుంకాలు విధిస్తారు. రష్యాతో వాణిజ్యం జరుపుతున్న దేశాలపై మళ్లీ సుంకాలను పెంచుతామంటూ ట్రంప్ సంకేతాలిచ్చారు. రష్యాతో డీల్ కుదరకపోతే సుంకా




లు తప్పవని అన్నారు. తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. భారత్‌పై సుంకాలతో విరుచుకు పడుతున్న అమెరికా చైనాను మాత్రం ఉపేక్షిస్తున్న విషయం తెలిసిందే. భారత్ కంటే ఎక్కువ మొత్తంలో చైనా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది. కాగా, భారత్‌పై విధించిన అదనపు సుంకాలపై కేంద్ర ప్రభుత్వం గట్టిగా స్పందిం చింది. అదనపు సుంకాల విధింపు అన్యాయమని, సమర్థనీయం, సహేతుకం కాదని స్పష్టం చేసింది. అదనపు సుంకాలు విచారకరమన్న భారత్.. దేశీయ ప్రయోజనాల కోసం ఏం చేయడా నికైనా సిద్ధమేనని ప్రకటించింది.

ఇక ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం కూడా స్పందించారు. అమెరికా ఆర్థిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు ఏదో ఒక మార్గం కనుక్కుంటామని దేశ ప్రజలకు భరోసా ఇచ్చా రు. 'ఎంత ఒత్తిడినైనా ఎదుర్కునేలా శక్తిమంతం అవుతాము. ఆత్మ నిర్భర భారత్ దిశగా మంచి పురోగతి సాధిస్తున్నాం. దీని వెనకాల రెండు దశాబ్దాల నాటి శ్రమ ఉంది. ఇందులో గుజరాత్ రాష్ట్రం పాత్ర ఎంతో ఉంది' అని అహ్మదాబాద్‌లో జరిగిన ఓ కార్యక్ర మంలో ఆయన పేర్కొన్నారు.



# ట్రంప్ చేతిపై ఎర్రని మచ్చ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుడి చేయి మణికట్టు దిగువ భాగంపై చర్మం కందిపోయినట్టు ఎర్రగా మారడం ప్రస్తుతం సంచలనం రేకెత్తిస్తోంది. అంతకు ముందు ఆయన ఎడమ చేతిపై కూడా దాదాపు ఇలాంటి సమస్యే కనిపించింది. దీంతో ఆయన అభిమానుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే కంగారు పడాల్సిందేమీ లేదని శ్వేత సౌధం వైద్య వర్గాలు తెలిపాయి. ట్రంప్ చేయిపై గతంలోనూ ఇలాంటివి కనిపించాయి. అప్పట్లో ఈ మచ్చలు కనిపించకుండా ట్రంప్ తన చేతికి ఫౌండేషన్‌తో లైట్‌గా మేకప్ కూడా వేసుకున్నారు. ఈసారి మాత్రం అలాంటి జాగ్రత్త ఏమీ తీసుకోకపోవడంతో మరోసారి మీడియా కంట పడింది. సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శ్వేతసౌధంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌తో సమావేశమయ్యారు. మీటింగ్‌కు ముందు ఇరు దేశాధినేతలు కరచాలనం చేసుకుంటుండగా తీసిన ఫొటోల్లో ట్రంప్ చేయిపై గాయాల్లాంటి మచ్చ కనిపించడం మరోసారి కలకలానికి దారితీసింది.

ఈ అంశంపై శ్వేత సౌధం అధికారిక వైద్యుడు షాన్ బార్బెల్లా, ప్రెస్ సెక్రెటరీ కెరొలీన్ లెవిట్ గతంలోనే వివరణ ఇచ్చారు. ట్రంప్ పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని భరోసా ఇచ్చారు. 79 ఏళ్ల ట్రంప్ నిత్యం అనేక మంది అతిథులతో కరచాలనం చేస్తారని, పైపెచ్చు ఆస్పిరిన్ ఔషధం వాడతారని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో చర్మంలోని సున్నిత కణజాలం కాస్త కందిపోయినట్టు కనిపిస్తుందని వివరించారు. ఇది వృద్ధుల్లో సాధారణంగా కనిపించే క్రానిక్ వీనస్ ఇన్‌సఫిషియన్సీ అని చెప్పుకొచ్చారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, సిరలు అనే రక్త నాళాల్లోని ప్రవాహాన్ని నియంత్రించే వాల్వ్‌లు (కవాటాలు) సరిగా పనిచేయకపోవడాన్ని వీనస్ ఇన్‌సఫిషియన్సీ అని పిలుస్తారు. సిరల్లోని ప్రవాహాన్ని గుండె వైపు మాత్రమే అనుమతించేలా ఈ కవాటాల నిర్మాణం ఉంటుంది. ఇవి బలహీన పడ్డ సందర్భాల్లో రక్త ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడి ఇలాంటి ఎర్రని మచ్చలు ఏర్పడే అవకాశం ఉంది.

# డిజిటల్ పన్నులు వేశారో..జాగ్రత్త

## ప్రపంచదేశాలకు ట్రంప్ హెచ్చరిక



అమెరికా టెక్ సంస్థల నుంచి డిజిటల్ పన్నులు వసూలు చేసే దేశాలకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా గట్టివార్నింగ్ ఇచ్చారు. ఆయా దేశాలకు అమెరికా నుంచి కంప్యూటర్ చిప్స్ ఎగు మతులపై ఆంక్షలు విధిస్తానని హెచ్చరించారు. ఆల్ఫబెట్, మెటా, అమెజాన్.. వంటి అమెరికా కంపెనీలపై డిజిటల్ పన్నులు, ఇతర ఆంక్షలు పెట్టే దేశాలు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. అమెరికా టెక్ కంపెనీలపై దాడులు చేసే దేశాలకు ఎదురొడ్డి నిలబడతామని అన్నారు.

'డిజిటల్ ట్యాక్స్‌లు, డిజిటల్ సర్వీస్ చట్టాలు, డిజిటల్ మార్కెట్ నియంత్రణలు అన్నీ అమెరికా కంపెనీలపై వివక్ష చూపించేం దుకు రెడీ చేశారు. చైనా కంపెనీలకు మాత్రం ఈ దేశాలు ఎలాంటి అడ్డంకులు కల్పించట్లేదు. ఈ తీరుకు ముగింపు పడాలి. ఇలాంటి దేశాలను అప్రమత్తం చేస్తున్నా. అమెరికా కంపెనీలు మీకు కాళ్లు తుడుచుకునే డోర్ మ్యాట్స్ వంటివి కావు. అమెరికాకు, అమెరికా కంపెనీలకు సముచిత గౌరవం ఇవ్వండి లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి' అంటూ ట్రంప్ ప్రపంచ దేశాలపై మండిపడ్డారు. డిజిటల్ పన్నుల విషయంలో అమెరికా కెనడాపై అగ్గి మీద గుగ్గిలమవుతున్న విషయం తెలిసిందే. కెనడాతో వాణిజ్య పరంగా తెగదెంపులు చేసుకుంటామని జూన్‌లో గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఈ అంశాల్లో ఈయూ మాత్రం అమెరికా అనుకూల ధోరణితో ముందుకు వెళుతోంది. ఇలాంటి వాణిజ్య అడ్డంకులు తొలగింపునకు కలిసి పనిచేస్తామని అమెరికా, ఐరోపా సమాఖ్య ఓ సంయుక్త ప్రకటన చేశాయి. ఎలక్ట్రానిక్ ప్రసారాలపై ఎలాంటి కస్టమ్స్ డ్యూటీలు విధించబోమని పేర్కొన్నాయి. నెట్‌వర్క్ యూసేజీ ఫీజులను కూడా విధించబోమని కూడా ఐరోపా సమాఖ్య పేర్కొంది. ప్రస్తుతం అనేక దేశాల ప్రభుత్వాలు అమెరికన్ కంపెనీల నుంచి సగటున 3 శాతం వరకూ పన్ను వసూలు చేస్తున్నాయి. అమెరికా కంపెనీలు ఆయా దేశాల్లో పొందుతున్న ఆదాయంపై ఈ పన్ను విధించాయి. ఫ్రాన్స్, స్పెయిన్, జర్మనీ, యూకే వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి.




రష్యా డ్రోన్లను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ ఏర్పాటు చేసిన వలలు

# సింధు నదీ ఒప్పందం..గతంలో ఏం జరిగింది?

జమ్మూకశ్మీర్‌లోని తావీ నది పోటెత్తుతుండటంతో భారత్ తాజాగా పాక్‌ను అప్రమత్తం చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పాక్‌లోని భారత హైకమిషన్ ద్వారా అక్కడి వర్గాలకు వరద ముప్పు సమాచారం అందజేసినట్టు తెలిసింది. అయితే ఈ విషయంలో పాక్, భారత్ ఇంకా స్పందించలేదు. సింధు నదీ జలాల తరువాత భారత్ నుంచి తొలి సానుకూల స్పందన ఇదేనని పరిశీలకులు కామెంట్ చేస్తున్నారు. మీడియా కథనాల ప్రకారం జమ్ములోని తావీ నదిలో వరద ఉధృతి ఎక్కువగా ఉన్న విషయంపై ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ అక్కడి ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. ఈ మేరకు పాక్ అధికారులు కూడా స్థానికులను అప్రమత్తం చేశారు. సింధు నదీ జలాల ఒప్పందం అమల్లో ఉన్న రోజుల్లో భారత్ ఇలాంటి సమాచారాన్ని సంబంధిత కమిషనర్‌ల ద్వారా అందించేది. పహల్గాం దాడి తరువాత పాక్‌కు బుద్ధి చెప్పేందుకు కేంద్రం ఈ ఒప్పందాన్ని నిలుపుదల చేసిన విషయం తెలిసిందే.



టిబెట్‌లో మొదలయ్యే సింధు నదీ జమ్మూకశ్మీరు మీదుగా పాక్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడి ఆర్థిక వ్యవస్థకు జీవనాడి. ఈ నేపథ్యం లో భారత్, పాక్ మధ్య సింధు, దాని ఉప నదుల జలాల పంపిణీ కోసం వరల్డ్ బ్యాంక్ చొరవతో 1960లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సింధు నదీ వ్యవస్థలో 20 శాతం నీటిని భారత్‌కు, మిగతా వాటా పాక్ కు కేటాయించారు. ఇందుకోసం పశ్చిమాన ఉన్న సింధు, జీలం, చీనాబ్‌లను పాక్‌కు, తూర్పున ఉన్న రావి, బియాస్, సట్లెజ్ నదుల ను భారత్‌కు కేటాయించారు. భారత్, పాక్‌ల కు కేటాయించిన నదీ జాలల్లో కొంత నీటి రెండో దేశం వాడుకునే వెసులుబాటు కూడా ఉంది. తాజాగా చినాబ్‌కు ఉపనది అయిన తావీలో వరద పోటెత్తడంతో భారత్ పాక్‌ను అప్రమత్తం చేసినట్టు తెలుస్తోంది. జమ్మూ, దోడా, ఉధంపూర్ జిల్లాల మీదుగా ప్రవహిం చే ఈ నది భారత సరిహద్దు దాటాక చీనాబ్ లో కలుస్తుంది.

# రోహిత్‌ను తప్పించేందుకే బ్రాంకో టెస్ట్..




భారత క్రికెటర్లను మరింత ఫిట్‌గా ఉంచే ప్రక్రియలో బీసీసీఐ ఇటీవల కొత్తగా ప్రవేశపెట్టిన బ్రాంకో టెస్టుపై విమర్శలు వస్తున్నాయి. టీమిండియా ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను నిర్ధారించేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న యోయో పరీక్షతో పాటు బ్రాంకో టెస్టునూ ఇకపై బీసీసీఐ  అమలు చేయనుంది.  టీమ్ ఇండియా ఆటగాళ్లలో ఫిట్నెస్ ప్రమాణాలను పెంచడం కోసం స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్ ఆడ్రియన్ లి రాక్స్ ఈ పరీక్షను జట్టుకు పరిచయం చేశాడు. అంటే ఇకపై ఓ ఆటగాడు పూర్తి ఫిట్‌గా ఉన్నాడని ధ్రువీకరించాలంటే అతడు యోయోతో పాటు బ్రాంకో టెస్టులోనూ పాసవ్వాల్సి ఉంటుంది. అయితే వెటరన్ స్టార్ రోహిత్ శర్మను జట్టులోంచి తప్పించేందుకు ఈ టెస్టును తీసుకువచ్చారని మాజీ ఆటగాడు మనోజ్ తివారీ సంచలన ఆరోపణ చేశాడు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ .. ఇప్పటికే టీ20, టెస్ట్ క్రికెటు వీడ్కోలు పలికారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డే ఫార్మాట్లోనే కొనసాగుతున్నారు. వీరు 2027 వన్డే వరల్డ్ కప్ ఆడదామనుకుంటున్నారు. అయితే రోహిత్ శర్మకు బ్రాంకో టెస్ట్ పాస్ కావడం కాస్త కష్టంతో కూడుకున్న పని అని మనోజ్ తివారీ ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డాడు. నా ఉద్దేశం ప్రకారం 2027 వరల్డ్ కప్ ప్రణాళిక నుంచి విరాట్ కోహ్లిని పక్కకు పెట్టడం అంత సులువు కాదు. కానీ వారు రోహిత్ శర్మను తప్పించాలనుకుంటున్నారు. ఇండియన్ క్రికెట్లో ఏం జరుగుతుందో నేను సునిశితంగా పరిశీలిస్తున్నా. రోహిత్ శర్మను భవిష్యత్తులో వన్డే జట్టు నుంచి దూరం చేయడం కోసమే ఇటీవల బ్రాంకో టెస్టును ప్రవేశపెట్టారు' అని మనోజ్ తివారీ ఆరోపించాడు. బ్రాంకో టెస్ట్ అత్యంత కఠినమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఒకటి. అయితే ఈ టెస్టు ఇప్పుడే ఎందుకు ప్రవేశపెట్టారనేదే ప్రశ్న. కొత్త హెడ్‌కోచ్ ఈ పరీక్షను మొదటి సిరీస్ నుంచే ఎందుకు అమలు చేయలేదు? అసలు ఇది ఎవరి ఆలోచన? దీన్ని ఎవరు ప్రవేశపెట్టారు?  ఇవి సమాధానాలు లేని ప్రశ్నలు. కానీ రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై మరింత దృష్టి పెట్టకపోతే.. ఈ టెస్ట్ పాసవడం అతడికి అంత తేలిక కాదు. ఈ బ్రాంకో టెస్ట్..సాకుతో రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి తప్పిస్తారని నేను భావిస్తున్నానని మనోజ్ తివారీ అన్నాడు. బ్రాంకో అంటే పరుగు పరీక్ష. ఎక్కువగా రగ్బీ ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను నిర్ణయించేందుకు ఉపయోగిస్తారు. దీని ద్వారా ప్లేయర్ల శారీరక సామర్థ్యం, వేగం, మానసిక దృఢత్వంపై అంచనాకు రావొచ్చు. ఈ పరీక్షలో ఒక ఆటగాడు విరామం లేకుండా ఆరు నిమిషాల వ్యవధిలో మొత్తంగా 1200 మీటర్ల దూరం పరుగెత్తాల్సి ఉంటుంది.

# కోహ్లినుంచే నేర్చుకున్నా...



మైదానంలో తిరుగులేని ఎనర్జీని, దూకుడును చూపించటం విరాట్ కోహ్లినుంచే తాను నేర్చుకున్నానని టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ తెలిపాడు. టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్ ఇటీవల ముగిసిన ఇంగ్లాండ్ టూర్‌లో తన సత్తా చాటాడు. అయిదు టెస్టుల్లో ఏకంగా 23 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. అలాగే రెండు సార్లు అయిదు వికెట్ల ప్రదర్శన కూడా చేశాడు. ముఖ్యంగా ఆఖరి టెస్టులో టీమ్ ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో భారతజట్టు ఈ సిరీస్ ను 2–2తో సమం చేసుకుంది.

స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి ఈ సిరీస్‌కు ముందే టెస్ట్ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో అతడు ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లలేదు. కానీ కోహ్లి ఎనర్జీని అభిమానులు మహ్మద్ సిరాజ్‌లో  చూశారు. తన దూకుడును ఈ సిరీస్ సందర్భంగా ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌కు సిరాజ్ రుచి చూపించాడు. ఈ ఎనర్జీ వెనక కారణం ఏంటని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు సిరాజ్.. తడుముకోకుండా, విరాటికోహ్లి నుంచే నేర్చుకున్నానని చెప్పాడు. ప్రత్యర్థులను మైదానంలో శత్రువులుగా, బయట స్నేహితులుగా చూడటం కూడా అతడి నుంచే అలవర్చుకున్నానని వివరించాడు. నేను పోరాటపటిమను విరాట్ కోహ్లి నుంచే నేర్చుకున్నా. దూకుడు వల్లే నేను చక్కగా బౌలింగ్ చేయగలుగుతున్నా. ఒకవేళ నేను దూకుడును ప్రదర్శించలేకపోతే.. అనుకున్నట్లుగా బౌలింగ్ చేయలేనని సిరాజ్ తెలిపాడు. అలాగే కోహ్లితో తనకున్న అనుబంధాన్ని అతడు వివరించాడు. 'టీమ్ ఇండియాతో పాటు, ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టులో నేను విరాట్ కోహ్లితో కలిసి ప్రయాణం చేశా. నాకు అతడితో మంచి అనుబంధం ఉంది. నిజానికి పాస్ట్ బౌలర్లు మైదానంలో దూకుడును చూపిస్తారు. కానీ విరాట్ కోహ్లి వారికంటే కూడా ఎక్కువ దూకుడును ప్రదర్శిస్తాడని మహ్మద్ సిరాజ్ పేర్కొన్నాడు.

ఇంగ్లాండ్ టూర్లో బాగంగా ఎదురైన ఓ ఘటనను సిరాజ్ పంచుకున్నాడు. 'ఓవల్ టెస్ట్‌లో హ్యారీబ్రూక్, జో రూట్ మధ్య చక్కటి భాగస్వామ్యం నెలకొంది. అది మమ్మల్ని కాస్త నిరుత్సాహపరిచింది. అప్పుడు నేను అందరినీ ఉత్సాహపరిచాను. తర్వాత జో రూట్‌ను పెవిలియన్ కు పంపి.. ఆటలో పైచేయి సాధించాం. అలాగే నేను కోహ్లి నుంచి మరో విషయం నేర్చుకున్నా. అదేంటంటే.. టీముకు మద్దతివ్వమని అతడు మైదానంలోని ప్రేక్షకులను కోరతాడు. దీంతో... వారంతా గట్టిగా అరుస్తూ జట్టును ప్రోత్సహిస్తారు. ప్రేక్షకుల మద్దతు బౌలర్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని సిరాజ్ అన్నాడు.

ఇంగ్లాండ్ టూర్‌లో సిరాజ్ ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లతో మైదానంలో అనేకసార్లు దూకుడుగా ప్రవర్తించాడు. కొన్నిసార్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నుంచి కూడా హెచ్చరికలు అందుకున్నాడు.

## సెంచరీతో చెలరేగిన రుతురాజ్



చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దేశవాళీ క్రికెట్ సీజన్‌ను ఘనంగా ప్రారంభించాడు. బుచ్చిబాబు టోర్నీలో మహారాష్ట్రకు ప్రాతినిధ్యం వహిస్తున్న అతడు.. మంగళవారం హిమాచల్‌ప్రదేశ్ తో ప్రారంభమైన మ్యాచ్‌లో సెంచరీతో కదంతొక్కాడు. 122 బంతుల్లో 10 ఫోర్ల సాయంతో 100 పరుగులు పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో రుతురాజ్ ఎంతో ఓపికగా బ్యాటింగ్ చేశాడు. తనలోని క్లాస్‌ను మరోసారి అభిమానులకు రుచి చూపించాడు. మహారాష్ట్ర ఇన్నింగ్స్‌లో రుతురాజ్‌తో పాటు ఆర్షన్ కులకర్ణి కూడా సెంచరీతో రాణించాడు. ఇటీవలే ముంబై నుంచి మహారాష్ట్రకు వలస పృథ్వీ షా ఈ మ్యాచ్‌లో ఆడటం లేదు. కాగా, బుచ్చిబాబు క్రికెట్ టోర్నీ తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెన్నైలోని వివిధ వేదికల్లో జరుగుతుంది. ఈ టోర్నీ మొత్తం 16 జట్లు నాలుగు గ్రూపులుగా విభజించబడి పోటీపడుతున్నాయి. ప్రతి గ్రూపులో టాప్‌లో నిలిచిన జట్లు నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.

ఇదిలా ఉంటే, ఈ సీజన్‌లో బుచ్చిబాబు టోర్నీ మ్యాచ్‌లు దులీప్ ట్రోఫీ షెడ్యూల్‌తో క్లాష్ అవుతున్నాయి. ఈ టోర్నీ ఆఖరి రోజు దులీప్ ట్రోఫీ ప్రారంభమవుతుంది. దులీప్ ట్రోఫీ ఆడుతున్న ఆటగాళ్లు బుచ్చిబాబు టోర్నీ చివరి రౌండ్ మ్యాచ్‌లకు దూరంగా ఉంటున్నారు. దులీప్ ట్రోఫీ ఆగస్ట్ 28 నుంచి మొదలవుతుంది. తొలి మ్యాచ్లో నార్త్ జోన్,ఈస్ట్ జోన్ తలపడను న్నాయి. అదే రోజు సెంట్రల్ జోన్, నార్త్ ఈస్ట్ జోన్ కూడా పోటీపడనున్నాయి. సౌత్ జోన్, వెస్ట్ జోన్ నేరుగా సెమీస్‌కు అర్హత సాధించాయి.

## పడిక్కల్..తృటిలో సెంచరీ మిస్




కర్ణాటకలో జరుగుతున్న మహారాజా ట్రోఫీలో ఆర్సీబీ ఆటగాడు దేవత్ పడిక్కల్ చెలరేగిపోయాడు. ఈ టోర్నీలో హుబ్లీ టైగర్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తూ లీడింగ్ రన్ స్కోరర్‌గా (11 మ్యాచ్ ల్లో 439 పరుగులు, 5 అర్థ సెంచరీలు) కొనసాగుతున్న అతడు.. మంగళూరు డ్రాగన్స్‌తో మంగళవారం జరిగిన జరుగుతున్న మ్యాచ్‌లో వెంట్రుక వాసిలో సెంచరీ చేజార్చుకున్నాడు. 98 పరుగుల వద్ద పడిక్కల్కు సెంచరీ పూర్తి చేసుకునే అవకాశం వచ్చినప్పటికీ చేజార్చుకున్నాడు. 19వ ఓవర్ ఐదో బంతికి సింగిల్ మాత్రమే తీసి 99 పరుగుల వద్ద ఆగిపోయాడు. పడిక్కల్ ఆ బంతికి సింగిల్ తీయకుండా ఉండి, చివరి బంతిని ఎదుర్కొని ఉంటే సెంచరీ పూర్తి చేసకునే అవకాశం ఉండేది. అయితే సింగిల్‌తో సంతృప్తి చెందిన అతడు.. 99 పరుగుల వద్ద నాటౌట్గా నిలిచిపోయాడు. చివరి బంతిని ఎదుర్కొన్న మన్వంత్ కుమార్ సిక్సర్ బాది టైగర్స్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. ఈ ఇన్నింగ్స్ లో 64 బంతులు ఎదుర్కొన్న పడిక్కల్ 10 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 99 పరుగులు చేశాడు. పడిక్కల్ రాణించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన టైగర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 210 పరుగుల భారీ స్కోర్ చేసింది.

## సూపర్ ఫామ్‌లో సంజూ




టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ భీకర ఫామ్‌తో అదరగొడుతున్నాడు. ఆసియా కప్ 2025 ప్రారంభానికి ముందు తన సొంత రాష్ట్రం కేరళలో జరుగుతున్న టీ20 లీగ్‌లో వరుస విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగిపోతున్నాడు. ఈ టోర్నీలో తానాడిన తొలి మ్యాచ్‌లోనే మెరుపు శతకంతో (అరైస్ కొల్లం సైలర్స్‌పై 51 బంతుల్లో 121: 14 ఫోర్లు, 7 సిక్సర్లు) బీభత్సం సృష్టించిన సంజూ.. తాజాగా రెండో మ్యాచ్‌లోనూ అదే తరహా విధ్వంసం కొనసాగించాడు. ఈ టోర్నీలో కొచ్చి బ్లూ టైగర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సంజూ.. మంగళవారం త్రిస్సూర్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 46 బంతుల్లో 4 ఫోర్లు, 9 సిక్సర్ల సాయంతో 89 పరుగులు చేసి ఔటయ్యాడు.

## మృతిచెందిన క్రికెటర్ల భార్యలకు ఆర్థిక సాయం

ఇండియన్ క్రికెటర్స్ అసోసియేషన్ (ఐసీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. మరణించిన భారత క్రికెటర్ల భార్యలకు రూ. లక్ష గ్రాంట్‌ను ప్రకటించింది. ఈ మొత్తాన్ని అర్హులైన వితంతువులకు ఒక్కసారిగా చెల్లిస్తారు. ఈ స్కీమ్ కింద తొలి దఫాలో దాదాపు 50 మందికి లబ్ధి చేకూరే అవకాశం ఉంది. మాజీ క్రికెటర్ల కుటుంబాలకు అండగా నిలిచే ప్రక్రియలో భాగంగా ఈ స్కీమ్‌ను పవేశపెట్టినట్లు ఏసీఏ తెలిపింది.

ఈ పథకానికి ప్రస్తుతం ఆమల్లో ఉన్న మిగతా పథకాలతో సంబంధం లేదు. అవి కొనసాగుతుండగానే, ఈ కొత్త పథకం అమల్లోకి వస్తుంది. ఇప్పటికే మరణించిన భారత మాజీ టెస్ట్ క్రికెటర్ల భార్యలకు ఐసీఏ నెలసరి పెన్షన్ ఇస్తోంది. కొత్త పథకానికి ఐసీఏ వార్షిక సంవత్సర రెండో బోర్డు మీటింగ్‌లో ఆమోదం లభించింది.

కాగా, మాజీ క్రికెటర్ల కుటుంబాలకు అండంగా నిలవడమే ధ్యేయంగా ఐసీఏ ఏర్పాటయింది. దీన్ని 2019లో స్థాపించారు. ఐసీఏలో 1750కు పైగా భారత మాజీ క్రికెటర్లు సభ్యులుగా ఉన్నారు. ఐసీఏ ఇప్పటికే 60 ఏళ్లు దాటి, పెన్షన్ లభించని మాజీ క్రికెటర్లకు సీనియర్ మెంబర్ రికగ్నిషన్ ప్రోగ్రామ్ కింద రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తోంది. అలాగే సభ్యుల కుటుంబాలకు రూ.2.5 లక్షల గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ కూడా ప్రొవైడ్ చేస్తుంది. వీటికి అదనంగా ప్రతి సభ్యుడికి ఏడాదికోసారి కంప్లీట్ బాడీ చెకప్ ప్రోగ్రాంను కూడా చేపడుతుంది.

# మిరాయ్ వాయిదా.. ఘాటీకి అడ్వాంటేజ్

ఇటీవల సినీ కార్మికులు చేపట్టిన సమ్మె కొత్త సినిమాలపై ప్రభావం చూపింది. ఇప్పటికే విడుదల తేదీలను ప్రకటించిన పలు సినిమాలు సమ్మె వల్ల కొంచెం ఆలస్యంగా రానున్నాయి. ఇందులో అగ్రకథానాయకులతోపాటు, యువ కథానాయకుల సినిమాలు ఉన్నాయి.

రవితేజ కథానాయకుడిగా భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'మాస్ జాతర'పలు వాయిదాల అనంతరం ఈ మూవీని వినాయక చవితి కానుకగా ఆగస్టు 27న విడుదల చేయాలని చిత్రబృందం భావించింది. అయితే, కార్మికుల సమ్మెతో చివరి దశలో కొన్ని పనులు నిలిచిపోయాయి. దీంతో సినిమా విడుదలను ప్రస్తుతం వాయిదావేస్తున్నట్లు నిర్మాణసంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ ప్రకటించింది. త్వరలోనే థియేటర్లలో మాస్ పండగను చూస్తారని తెలిపింది.కొత్త విడుదల తేదీని కానీ, నెలను కానీ ప్రస్తావించ లేదు. దీంతో రవితేజ అభిమానులు కాస్త నిరాశపడ్డారు.

టీజర్‌తోనే అంచనాలను పెంచిన ఫాంటసీ థ్రిల్లర్ 'మిరాయ్', యువ కథానాయకుడు తేజ సజ్జా కీలకపాత్రలో కార్తిక్ ఘట్టమనేని దర్శ కత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది.

ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ మూవీ తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అయితే, నిర్మాణానం తర పనులు ఇంకా పూర్తికాకపోవడంతో వారం ఆలస్యంగా ప్రేక్షకులను పలకరించనుంది. సెప్టెంబరు 12న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు, ఇతర భారతీయ భాషల్లోనూ విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అయితే 'మిరాయ్' వాయిదా ఘాటీకి కలిసిరానుంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా ఘాటీ. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది.

ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచివస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి'పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది.




# శ్రీదేవి ఆస్తిని కబ్జా చేశారు



తన భార్య, దివంగత నటి శ్రీదేవి ఆస్తిని ముగ్గురువ్యక్తులు కబ్జా చేశారంటూ బోనీ కపూర్ కోర్టును ఆశ్రయించారు. వారు చట్టవిరుద్ధంగా హక్కులను సొంతం చేసుకున్నారని ఆరోపించారు. ఆమె ఎంతో కష్టపడి ఆ స్థిరాస్తిని కొనుగోలు చేసిందని ఈ విషయంలో తమకు న్యాయం చేయాలంటూ మద్రాసు హై కోర్టులో పిటిషన్‌వేశారు. దాని వివరాలను కోర్టుకు వివరించారు. 1988 ఏప్రిల్‌లో శ్రీదేవి మద్రాసులో ఎంసీ మొదలియార్ అనే వ్యక్తి వద్ద స్థిరాస్తిని కొనుగోలు చేశారు. దానికి సంబంధించిన పత్రాలన్నీ పరిశీలించిన తర్వాతే ఆమె దాన్ని కొనుగోలు చేసినట్లు బోనీ కపూర్ తెలిపారు. అతడికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారని, వారందరి దగ్గర వారసత్వ ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించిన తర్వాతనే శ్రీదేవి ఈ ఆస్తిని సొంతం చేసుకున్నట్లు బోనీ కపూర్ వెల్లడించారు. అయితే, మొదలియార్ రెండో భార్య కుమారులు ఈ ఆస్తిలో వారికి కూడా వాటా ఉందంటూ తహశీల్దార్ కార్యాలయంలో అప్పీల్ చేశారన్నారు. దీనిపై ప్రభుత్వ అధికారుల నిర్ణయంతో తాజాగా చట్టవిరుద్ధంగా దీని హక్కులను వారు సొంతం చేసుకున్నారని బోనీ కపూర్ హైకోర్టులో కేసు వేశారు. మోసపూరితమైన పత్రాలను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన భార్య బతికి ఉండగానే మొదలియార్ రెండో వివాహం చేసుకున్నారన్న విషయాన్నీ బోనీ కపూర్ ప్రస్తావించారు. విచారించిన జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ నాలుగు వారాల్లోగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని.. ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తాంబరం తాలూకా తహసీల్దారు ఆదేశించారు. 1996లో బోనీ కపూర్ ను శ్రీదేవి వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి ఇద్దరు పిల్లలు (జాన్వీ కపూర్, ఖుషి కపూర్). 2018లో శ్రీదేవి మరణించారు.

## కోహ్లి లైక్‌తో మారిన దశ

అదృష్టం కలిసిరావటంతో ఒక్కసారిగా ఫేమస్ అయ్యారు నటి అవనీత్ కౌర్. అనుకోకుండా ఆమె పోస్టుకు విరాట్ కోహ్లి లైక్ కొట్టడంతో గంటల వ్యవధిలోనే ఆమెకు 2 మిలియన్ల మంది ఫాలోవర్స్ పెరిగారు. సోషల్ మీడియాలో ఆమెతో పాటు, కోహ్లి లైక్ కూడా ఎన్నో చర్చలకు దారి తీసింది. దీనిపై ఇప్పటికే విరాట్ వివరణ ఇవ్వగా.. ఎట్టకేలకు అవనీత తాజాగా స్పందించారు. ఆమె తాజా చిత్రం 'లవ్ ఇన్ వియత్నాం' సినిమా ప్రచారంలో పాల్గొన్న అవనీత్... నెటిజన్లే కాకుండా అగ్ర నటీనటులు కూడా తనపై ప్రేమాభిమానాలు చూపుతున్నారని అన్నారు. కోహ్లి లైక్‌పై పరోక్షంగా ప్రస్తావిస్తూ నవ్వుతూ సమాధానమిచ్చారు. 'ప్రేమ దొరుకుతూనే ఉండాలి.. నేను ఈ మాటకు మించి చెప్పలేను' అని అన్నారు.

అవనీత్ ఫొటోను విరాట్ లైక్ చేసిన తర్వాత ఆమె జీవితం పూర్తిగా మారిపోయిన విషయం తెలిసిందే. ఇన్‌స్టాలో ఆమె ఫాలోవర్స్ మిలియన్లలో పెరిగారు. అలాగే 12 బ్రాండ్లను ప్రమోట్ చేయడం కోసం ఆమె సైన్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇక తన లైక్‌పై కోహ్లి గతంలోనే క్లారిటీ ఇచ్చారు. ఇన్‌స్టా లోని ఫీడ్‌ను క్లియర్ చేస్తుండగా పొరపాటున లైక్ బటన్ ప్రెస్ అయిందని చెప్పారు. దీనివెనక ఎలాంటి ఉద్దేశం లేదని స్పష్టతనిచ్చారు. దయచేసి అనవసర ఊహాగానాలు సృష్టించొద్దన్నారు. మరోవైపు ఈ మొత్తం వ్యవహారంపై పలువురు సెలబ్రిటీలు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. పొరపాటున జరిగిందా.. లేదా అనేది తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు రాసేశారన్నారు. సోషల్ మీడియాలో ప్రజలు అనవసరంగా సమయం వృథా చేస్తున్నారని అభిప్రాయపడ్డారు.



## బాహుబలి: ది ఎపిక్

'బాహుబలి: ది బిగినింగ్' సినిమా విడుదలై పదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా సినిమాని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు దర్శకుడు రాజమౌళి ఇటీవల అధికారికంగా ప్రకటించారు. రెండు పార్టులుగా వచ్చిన ఈ సినిమాల్ని ఇప్పుడు 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకటే సినిమాగా తీసుకురానున్నారు. అక్టోబరు 31న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మంగళవారం టీజర్‌ను విడుదల చేశారు. దీనికి సంబంధించిన పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా రీ రిలీజ్ నేపథ్యంలో టీమ్ అంతా ప్రమోషన్స్ నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రభాస్, అనుష్క, రానా సహా నటీనటులు, దర్శకుడు రాజమౌళి కూడా ఇందులో భాగం కానున్నారు.

## దేవుడిని మోసం చేయలేవు..

జయం రవి.. తన భార్య ఆర్తితో విడాకులు తీసుకుంటునట్లు కొన్నాళ్ల క్రితం ప్రకటించారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య సోషల్ మీడియా వేదికగా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. ప్రస్తుతం వీరి విడాకుల కేసు కోర్టు పరిధిలో ఉంది. తన భర్త నుంచి నెలకు రూ.40 లక్షలు భరణం ఇప్పించాలని కోరుతూ ఆర్తి ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. విడాకులు కేసు కోర్టులో ఉండగానే రవి తన స్నేహితురాలు, సింగర్ కెనీషాతో సన్నిహితంగా ఉంటున్నారు. చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు. తాజాగా రవి తన స్నేహితురాలు, గాయని కెనీషాతో కలిసి తిరుమల వెళ్లడం నెట్టింట చర్చనీయాంశంగా మారింది. వీరికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్తి సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది.

ఇన్‌స్టాగ్రాంలో ఎప్పుడూ యాక్టివ్గా ఉండే ఆర్తి తాజాగా ఓ పోస్ట్ పెట్టారు. "నువ్వు ఇతరులను మోసం. చేయొచ్చు. నిన్ను నువ్వు మోసం చేసుకోవచ్చు. కానీ, దేవుడిని మోసం చేయలేవు" అని స్టోరీలో పోస్ట్ చేశారు. దీంతో ఆమె జయం రవిని ఉద్దేశించే ఈ పోస్ట్ పెట్టి ఉంటారని అభిమానులు భావిస్తున్నారు. ఇటీవల కూడా ఆమె పిల్లలను ఉద్దేశిస్తూ ఓ నోట్ షేర్ చేశారు. 'ఉత్తమ తల్లిదండ్రులంటే వారెప్పుడూ పిల్లల కోసమే అలోచిస్తారు. ఎందుకంటే అమాయకులైన పిల్లలు అందరి ప్రేమకు అర్హులు, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వారిని కాపాడుకోండి" అని రాసుకొచ్చారు.

వీరిద్దరూ విడాకులు ప్రకటించిన సమయంలో ఒకరిపై ఒకరు సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేసుకున్నారు. ప్రస్తుతం వీరి విడాకుల కేసు కోర్టు పరిధిలో ఉంది. తన భర్త నుంచి నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించాలని కోరుతూ ఆర్తి ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు.



## అలెగ్జాండ్రా రాక అందుకోసమేనా..

ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీలో సినిమా వచ్చినా అది పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు రీచ్ అవ్వాలి. అదే మేకర్స్ టార్గెట్. బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, దంగల్, పీకే, కేజీఎఫ్ వంటి చిత్రాలు పాన్ ఇండిమా సినిమాకు బాటలు వేశాయి. ఇప్పుడు సినిమాకు భాష, ప్రాంతం అనే సరిహద్దులు పూరిగా చెరిగిపోయాయి. ఇప్పుడు టార్గెట్ హాలీవుడ్. ఆ విస్తృత మార్కెట్‌ను అందిపుచ్చుకోవడం ఎలా? హాలీవుడ్ క్రిటిక్స్, గోల్డెన్ గ్లోబ్స్, ఆస్కార్ పురస్కారాల్లో గుర్తింపు పొందడం ఎలా అన్నది ఆలోచిస్తే.. భారతీయ సినిమా అంతర్జాతీయ మార్కెట్‌కు భారతీయ సినిమా ఇంకా దూరంగానే ఉంది. ఆ విషయంలో ఎస్ఎస్.రాజమౌళి బృందం సఫలమయ్యారు. ఇంటర్‌నేషనల్ స్థాయిలో ఆర్‌ఆర్‌ఆర్‌కు క్రేజ్ తీసుకొచ్చి తెలుగు సినిమా మార్కెట్‌ను పెంచారు. గోల్డెన్ గ్లోబ్- హాలీవుడ్ క్రిటిక్స్ పురస్కారాలు దక్కించుకున్నారు. తదుపరి ఆస్కార్ స్టేజ్ మీద నిలిచి ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం రాజమౌళి.. మహేష్ 29 చిత్రాన్ని హాలీవుడ్ స్థాయిలో భారీగా తెరకెక్కిస్తున్నారు. ఆ రేంజ్ తగ్గకుండా రిలీజ్ కూడా ప్లాన్ చేస్తున్నారు.

ఇప్పుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా అదే దారిలోకి వెళ్లనున్నారు. ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు. 'ఎ26' సినిమాను అంతర్జాతీయ మార్కెట్లో పరుగులు పెట్టించాలనే తపన తొలి నుంచి కనిపిస్తోంది. దానితోపాటు రూ.2000 కోట్లు వసూళ్లు రాబట్టాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని సోషియో ఫాంటసీ- సైన్స్ ఫిక్షన్ కేటగిరీలో అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కిస్తామని చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది. హాలీవుడ్ స్టంట్ కొరియోగ్రాఫర్లు, అంతర్జాతీయ సాంకేతిక నిపుణులు, వీఎఫ్ఎక్స్ సహా పలు విభాగాల్లో చేస్తుండడం సినిమాకు మరింత క్రేజ్‌ను తెస్తుంది. సినిమా ప్రమోషన్స్ విషయంలోనూ మేకర్స్ వినూత్న రీతుల్లో ప్లాన్ చేయనున్నారట. ప్రస్తుతం అట్లీ బృందం హాలీవుడ్ స్టూడియోతో కలిసి పని చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఉన్నట్టుండి కోనెక్ట్ మోబిసీన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అలెగ్జాండ్రా ఇ విస్కోంటి ముంబైలో అడుగుపెట్టడం రకరకాల ఊహాగానాలకు తావిస్తోంది. రెండు దశాబ్దాలకు పైగా పలు స్టూడియోలతో పని చేసిన అలెగ్జాండ్రా అవతార్, డూన్, జురాసిక్ వరల్డ్, బార్బీ, ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ సహా వంద పైగా చిత్రాలకు పని చేశారు. ముఖ్యంగా క్రియేటివ్ ప్రమోషన్స్ విషయంలో అలెగ్జాండ్రా సుప్రసిద్ధులు. ఆమె మార్కెటింగ్ స్ట్రాటజీ అల్లు - అట్లీ సినిమాకి ప్రధాన బలంగా మారనుందని విశ్లేషకులు చెబుతున్నారు. అలెగ్జాండ్రా ప్రస్తుతం ముంబై పరిశ్రమతో పాటు, ప్రాంతీయ భాషా చిత్రాలకు చెందిన దిగ్గజాలతో కలిసి పని చేస్తారని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. భారతీయ చిత్రాల మార్కెట్ రేంజును అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు, కొత్త దారి చూపించే బాధ్యతను దక్షిణాది ప్రముఖులు తీసుకోవడం ఆసక్తిని కలిగిస్తోంది.